తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 04 ఫిబ్రవరి 2025 | పేజీలు-20

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి



# బడ్జెట్ కేటాయింపుల్లో.. రాష్ట్రానికి అన్యాయం



- కేంద్ర బడ్జెట్ బడా బాబులా కోసమే
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఇది ముమ్మాటికీ సామాన్యుల బడ్జెట్ కాదు
- నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ
- జీఎస్టీ రూపంలో కేంద్రానికి పెద్ద మొత్తంలో డబ్బులు పంపిన
- బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి సున్నా
- ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి
- బడ్జెట్ కి నిరసిస్తూ నాగర్ కర్నూల్ కేంద్రంలో ధర్నా





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వకుండా బడ్జెట్ కేటాయింపుల్లో , అన్యాయానికి గురి చేసిందని మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి - మిగతా2లో

## సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలి



4

## ప్రతి ఒక్కరూ సమాజసేవకు పునరాంకితం కావాలి



# బడ్జెట్ కేటాయింపుల్లో.. రాష్ట్రానికి అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

తీవ్ర అన్యాయం జరిగిందని బడ్జెట్కి నిరసిస్తూ సోమవారం నాగర్కర్నూల్ జిల్లా పట్టణ కేంద్రంలో డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచికుల్లదామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం బడా బాబులకి మాత్రమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై అక్కాసు తోనే కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద మధ్యతరగతుల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ బడ్జెట్ కేవలం బడా బాబులకు దోచిపెట్టడానికి ఉందని ఎమ్మెల్యే వంశీకృష్ణ విమర్శించారు. ఈ బడ్జెట్ కేటాయింపు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని ఎమ్మెల్యే వంశీకృష్ణ తీవ్రంగా మండిపడ్డారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ధి కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాగా వేతన జీవులకు పెద్ద ఎత్తున సంతృప్తి పరుస్తామంటూ గొప్పలు చెప్పుకుంటూ.. ముష్టి వేసినట్టు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపడం సరైనది కాదని ఆయన హితవు పలికారు. కాగా కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రాల్లో బడ్జెట్ కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఆ లేక





తెలంగాణ రాష్ట్రానికి వివక్ష చూపే బడ్జెట్ ఆ అని సూటిగా కేంద్రాన్ని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం నుండి జీఎస్టీ రూపంలో లక్ష కోట్ల రూపాయలు పంపిస్తే, తెలంగాణ బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి 0 బడ్జెట్ కేటాయిస్తూ, సవతి తల్లి ప్రేమ చూపిందని నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుగా పడ్డారు. రాష్ట్రంలో బిజెపి 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి నిధులు తీసుకో రావడంలో పూర్తిగా విఫలమయ్యారని కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆరోపించారు. ఈ బడ్జెట్ బడా కార్పొరేషన్ల కోసమే ప్రవేశపెట్టినట్టు ఉందని ఈ బడ్జెట్లో సామాన్య ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరాలేదని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వ్యాఖ్యానించారు. బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని రాష్ట్రాలకు సమానంగా చూడాలి తప్ప తెలంగాణ రాష్ట్రానికి వివక్షత చూపడం సరైనది కాదని ఆయన అన్నారు.

**బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు అన్యాయం:**

తెలంగాణ రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వే కోచ్ లతోపాటు ఫ్యాక్టరీలు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం హై స్పీడ్ రైల్వే ట్రాక్ల నిధులు కేటాయింపులకు ఊసే లేదని, కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలకు దృష్టిలో ఉంచుకొని ఆ రాష్ట్రాలకి బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. అదేవిధంగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు రైల్వే లైనుతోపాటు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా మొదలైన అంశాలలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ వివిధ తాలూకాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి. హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం



చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటియుసి సభ్యులు




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ సర్కిల్ 21 మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్ర%శీ% అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రంగారాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చందు యాదవ్ శేరిలింగంపల్లి అధ్యక్షులు తుపాకుల రాములు మహిళా సంఘం నాయకులు కే లక్ష్మీ మున్సిపల్ రంగం కార్యదర్శి శేరిలింగంపల్లి పరమేష్ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యాప్ ఆధ్వర్యంలో భారత్‌లో అత్యాధునిక మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీ






**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):**

మెదడు సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా బ్రెయిన్ ట్యాప్ ఏర్పాటు చేసిన భారతదేశంలో అత్యాధునిక మెదడు ఫిట్‌నెస్ టెక్నాలజీని హైదరాబాద్‌లోని టీ హబ్ లో కజకిస్తాన్ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రెయిన్ ట్యాప్ వ్యవస్థాపకుడు, సహ సీఈఓ డాక్టర్ పాట్రిక్ పోర్టర్, సహ వ్యవస్థాపకురాలు, సీఎంఓ సింథియా పోర్టర్, బ్రెయిన్ ట్యాప్ బోర్డు డైరెక్టర్ విషాల్ బైజాల్, చీఫ్ సైన్స్ ఆఫీసర్ బ్రెయిన్ ట్యాప్, యూఎస్ డాక్టర్ ఫ్రాన్సిస్కో సిద్రల్, నిర్వాణ న్యూరో ప్రైవేట్ లిమిటెడ్ బ్రెయిన్ ట్యాప్, యూఎస్ సీఓఓ ఛయాల్ బైజాల్, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ బ్రెయిన్ ట్యాప్, ఇండియా హర్షిల్ మౌన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు సాంకేతికతను

## మాదకద్రవ్యాల నివారణ పై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 3( ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో స్టేట్ లెవెల్ కోఆర్డినేటింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం నియంత్రణపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అధిక శాతం మందిని ప్రధానంగా యువత మాదకద్రవ్యాల బారిన పడి ఆర్థికంగా మానసికంగా ఆరోగ్యపరంగా నష్టపోయి జీవితాలను కోల్పోతున్నారని అటువంటి వారిని చైతన్య పరిచే బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఎల్.సి.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని, ఎక్కువగా యువత వాటి బారిన పడి ఎన్నో జీవితాలను కోల్పోతున్నారని, అటువంటివారిని అధ్యాపకులందరూ చైతన్య పరచడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా యువతీ యువకులు విద్యార్థినీ విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండడానికి మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి వారిని కాపాడడానికి ఈ



కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీమతి ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి నరసింహ, లైబ్రేరియన్ డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ గీత నాయక్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, డాక్టర్ వి. నాగరాజ్ యాదవ్, డాక్టర్ అపర్ణ చతుర్వేది,ఎస్ నాగేంద్ర తో పాటుగా ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలి





**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**-ప్రజావాణికి 63 దరఖాస్తులు.**

**సంగారెడ్డి , ఫిబ్రవరి 3 , ప్రజా జ్యోతిల్లిక్స్ ప్రతినిధి :-**

ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధప్రాంతాల నుండి ప్రజలు 63 దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు మళ్లీ మళ్లీ వస్తున్నాయని అలా రాకుండా అధికారులు వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులకు ఆయా శాఖల వారీగా పంపించనున్నట్లు తెలిపారు . వాటిని సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో రెవెన్యూ శాఖ 28, పౌర సరఫరాల శాఖ 3, మార్క్ ఫెడ్ 1, సర్వే ల్యాండ్ రికార్డ్ 6, పంచాయితీ పి టి విభాగం



2, పంచాయతీరాజ్ 4, డి.ఆర్.డి ఓ 4, పీ.డి మెప్మా 1, మున్సిపల్ విభాగం 3, మొత్తం వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 1, పశువు వైద్య శాఖ 1, వైద్య ఆరోగ్యశాఖ 1, పోలీస్ శాఖ 1, రవాణా శాఖ & రెగ్యులేటరీ శాఖలు 2, మొత్తం 63 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, డి ఆర్ ఓ, పద్మజ రాణి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

**- చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి**

**- చేవెళ్లలో కాఫీ హౌస్ శవర్మ కేఫ్ ప్రారంభం**

**చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):**



యువత వ్యాపార రంగాల్లో రాణించాలని చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణంలో కేసారం గ్రామానికి చెందిన కాసుల వినయ్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ ఏర్పాటుచేసిన నూతన కేఫ్ ను చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కేఫ్ ను ప్రారంభించిన అతిథులను నిర్వాహకులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ పాటి దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి గణపురం తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సమాజసేవకు పునరాంకితం కావాలి





– మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత యాస మల్లారెడ్డి

– వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ సిట్టింగ్ మ్యాట్స్ పంపిణీ



చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):

సమాజంలో మనం ఎంత కాలం ఉన్నాం మనది కాదు సమాజానికి జాతికి మనం ఏమి ఇచ్చాం ఏం చేశామన్నది ముఖ్యమని మహాత్మ జ్యోతిరావు పూలే బహుజన ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి పిఆర్ఓ యాస మల్లారెడ్డి అన్నారు. సోమవారం వసంత పంచమిని పురస్కరించుకొని జహీరాబాద్ మండలం నవంద్గి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ చెప్పులు సిట్టింగ్ మ్యాట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమాజసేవలో పునారంకితం కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంతో ప్రతిభ ఉంటుందని వారిని మరింత ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉంటారన్నారు. పట్టణ ప్రాంతాలకే కొంతమంది సేవలు అందిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో అంకిత ఫౌండేషన్ లాంటివారు గ్రామీణ ప్రాంతాలకు సైతం సేవలు చేస్తున్నారని ఇలా అందరూ గ్రామాల్లో సేవ చేయడం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. పాఠశాలలో మరిని సౌకర్యాలకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో నిరుపేదలకు వైద్య సేవలు సైతం అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుడు మధుసూదన్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమని మధుసూదన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకటరామారెడ్డి, గాండ్ల వీరన్న, షావుకారి గాల్ రెడ్డి, యాస చెన్నారెడ్డి, యాస జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, యూత్ నాయకులు సురేష్, రవి, లక్ష్మణ్, వడ్ల కాశప్ప, భీమిరెడ్డి, భార్గవ్ రెడ్డి, మొగులప్ప, లక్ష్మణ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా






-పులి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :

ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ సోసైటీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి దూసుకుపోతున్నాడు. పాపి రెడ్డి నగర్ లోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారంలో ఇంటి యజమానులను ఈనెల 7వ తేదీన జరిగే ఎన్నికలలో పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక ప్రదేశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి ప్రజాక్షేత్రంలో ప్రధానంగా ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఈ తరుణంలో స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల అభిప్రాయాల మేరకు త్రాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య వంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతుగా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వ్యక్తం చేశారు. అదేవిధంగా అధికంగా నెలకొన్న సమస్యలపై అధికారులతో చర్చించి అట్టి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధి పథంలో నడవాలి అంటే పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఒకసారి అవకాశం ఇస్తే కాలనీలో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి పాపిరెడ్డి నగర్ కాలనీ అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతాను అని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.

## సమస్యల పరిష్కారం కొరకే ప్రజావాణి

– చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ



చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):

సమస్యల పరిష్కారం కొరకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ తెలిపారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి రెండు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... భూ సమస్యలకు ప్రజావాణిలో పరిష్కారం లభిస్తుంది అన్నారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆఫీస్ ఇన్చార్జి రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ట్రాక్యాబ్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ ప్రారంభం

ముషీరాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :

ULTRACAB WIRES & CABLES GHAR SURAKSHIT - AAP SURAKSHIT

ప్రముఖ ఎలక్ట్రిక్ వైర్లు, కేబుల్ తయారీ, ఎగుమతిదారు అయిన అల్ట్రాక్యాబ్ ఇండియా లిమిటెడ్ యొక్క రూ.4981 లక్షల రైట్ ఇష్యూ సబ్స్క్రిప్షన్ ను ప్రారంభించినట్లు అల్ట్రాక్యాబ్ ఇండియా లిమిటెడ్ ఎండీ, చైర్మన్ నితేష్ వాఘాసియా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఒక్కో షేరు ధర రూ.14.5గా ఉన్న ఈ కంపెనీ రైట్ ఇష్యూ ఈనెల 11న ముగియనుందని పేర్కొన్నారు. ఆన్-మార్కెట్ హక్కుల ఉపసంహరణకు చివరి తేదీ ఈనెల 5 వరకు ఉందన్నారు.

## బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి

– ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ అడక్షుడు గోటూరి చరణ్ గౌడ్

మొయినాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి )




కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ అడక్షుడు గోటూరి చరణ్ గౌడ్ అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారం గానికి నిధులు కేటాయించకపోవడాన్ని ఆయన ఖండించారు. కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి చూపిందన్నారు. విద్యారంగానికి నిధులు కేటాయించలేదన్నారు. గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామ మాత్రంగా 0.2శాతం పెరిగిందని పెరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులకు వడ్డీ లేని రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను కూడా విస్మరించిందని తెలిపారు.

## విశ్వం ఎడ్యుటెక్ అబాకస్, వేదిక్‌మాథ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :**




విశ్వం ఎడ్యుటెక్ అబాకస్, వేదిక్‌మాథ్ గత 18 సంల నుండి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తుంది. కూకట్‌పల్లిలోని పీఎన్ ఎమ్ స్కూల్‌లో ఆదివారం పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ల నుండి 595 పాఠశాలలనుండి 936 మంది విద్యార్ధులు పాల్గొన్నారు. 18 కేటగిరీలలో పోటీపడి 54 మంది విద్యార్ధులు విజేతలుగా ఎంపికయ్యారు. వీరు తదుపరి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని విశ్వం ఎడ్యుటెక్ సీఈఓ హరిచరణ్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మధు వారణాసి విచ్చేసి మాట్లాడుతూ పిల్లలలో గణితం అంటే భయం ఉందని, వీటిని నేర్చుకోవడం వలన వారిలో జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్ధులు, తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా బాబురావు ఘన విజయం

**–శుభాకాంక్షలు తెలిపిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :**



శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల ప్రగతి నగర్ బస్తీ ఆదివారం జరిగిన రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా బాబురావు ఘనవిజయం సాధించారు.

సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ బాబురావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ా ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, అమరేందర్ రెడ్డి, ప్రేమ్, అవినాష్, లోకేష్, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి 25వ వార్షిక మహోత్సవంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు...

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాజులరామారం డివిజన్ పరిధిలోని ఉషా ముల్లపూడి రోడ్డు మహదేవపురం నందు వెలసిన శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయ 25'వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సందర్భంగా వసంత పంచమి బుధవారం శ్రీ యోగాన్నాపూర్ణేశ్వరి మాతకు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని మాతా అన్నపూర్ణేశ్వరి దేవి దివ్య దర్శనమును గావించి మాన్యశ్రీ జగన్ గురూజీ వేదాఆశీర్వచనములు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా జుంజూరు సురేష్ కుమార్ నియామకం

**మొయినాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి )**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మొయినాబాద్ మండలాధ్యక్షుడు కొండిగారి మహేందర్ మాదిగ గ్రామాలలో నూతన కమిటీలను నియమిస్తున్నారు గురువారం మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని నియమించారు.గ్రామ అధ్యక్షుడిగా జుంజూరు సురేష్ కుమార్,ఉపాధ్యక్షుడిగా మల్కపురం అర్జున్,అధికార ప్రతినిధిగా పామేన ప్రవీన్,ప్రదాన కార్యదర్శిగా తొంట శ్రవణ్ కుమార్,సంయుక్త కార్యదర్శిగా ముత్తని రవి,ప్రచార కార్యదర్శిగా తొంట రాజశేఖర్,కోశాధికారిగా రాగిచెట్టు నరేందర్,సలహా దారులుగా జీ.యాదయ్య,జే.వెంకటేష్ లను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు చాటారు.అనంతరం నూతన కమిటీ మాట్లాడుతూ..ఫిబ్రవరి 7న హైదరాబాద్ నిర్వహించతలపెట్టిన "వేయి గొంతులు – లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని దండోరా మ్రోగించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కనగళ్ల సునీల్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్,సీనియర్ నాయకులు,గ్రామస్తులు తదితరులున్నారు.

# ప్రమాదంలో ఎమ్మెల్యే గన్ మెన్ మృతి



**– గన్మెన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య**

**చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం బుల్కాపూర్ గ్రామానికి చెందిన 2018 బ్యాచ్ పోలీస్ ముత్తంగి శ్రీనివాస్ వయసు 28 సంవత్సరాలు ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందారు. శ్రీనివాస్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు గత నాలుగు సంవత్సరాలుగా గన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. కొండకల్ గ్రామం నుంచి వెలిమేల వరకు తన బైక్ పై వెళ్తుండగా వెలిమెల తాండ శివారు వద్దకు చేరుకోగానే అడవి పందులు రోడ్డుకు అడ్డం రాగా బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పటాన్చెరువు గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రికి చేరుకొని శ్రీనివాస మృతదేహాన్ని చూసి బాగోద్వేగానికి లోనయ్యారు. అనంతరం మీడియా తో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాలు నా దగ్గర గన్మెన్ గా పనిచేస్తునడని సమయపాలనకు వచ్చి అందరితో సన్నిహితంగా ఉంటూ తన డ్యూటీ తాను చేసుకునేవాడని తెలిపారు. కుటుంబ సభ్యులకు యాదయ్య ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస్ కుటుంబానికి 50,000 ఆర్థిక సాయం అందజేశారు. మృతునికి ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారు. గన్మెన్ శ్రీనివాస్ చనిపోయిన విషయం తెలిసి గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. పోలీసులు అధికార లాంఛనాలతో శ్రీనివాస్ అంత్యక్రియలను నిర్వహించారు.





# గ్రామాల అభివృద్ధికి బిజెపి కృషి

**– చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం**

**– మల్కాపూర్ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

**చేవెళ్ల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి):**

గ్రామాల అభివృద్ధికి బిజెపి పార్టీ కృషి చేస్తుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేసు రత్నం అన్నారు.చేవెళ్ల మున్సిపాలిటీ మల్కాపూర్ వార్డులో ఎంపీ ల్యాండ్స్ నిధులు ఐదు లక్షలతో చేపట్టిన సిసి రోడ్ పనులను మాజీ ఎమ్మెల్యే రత్నం పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని రత్నం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు అధిక నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శర్వలింగం, మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మాణిక్య రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, జయసింహారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో విశ్వకర్మల పాత్ర మరువలేనిది

**-విశ్వకర్మల సమస్యలు పరిష్కరిస్తాం**
**-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**
**-తల్లోజు ఆచార్య జాతీయ బీసీ కమిషన్ మెంబర్**

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

సమాజంలో విశ్వకర్మల పాత్ర మరువలేనిదని సృష్టిలో ప్రతి పనికి ముందంజలో ఉండేవారు విశ్వకర్మలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచార్య ఈ సందర్భంగా అన్నారు. అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సదస్సు సాగర్ రింగ్ రోడ్ కేకే గార్డెన్ లో ఘనంగా నిర్వహించినారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడారు. ప్రభుత్వం నుండి అందే ఫలాలు నేటి వరకు ఎవరికీ అందలేదో వారిని గుర్తించి ఆ ఫలాలు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో విశ్వకర్మల బిడ్డలైన ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి మారోజు వీరన్న పాత్ర ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విశ్వకర్మలు అత్యంత ప్రీతిపాత్రులని అందుకోసం దేశవ్యాప్తంగా విశ్వకర్మ యోజన పథకాన్ని ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ ఘనత ఆయనకే దక్కిందన్నారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం ఎప్పటికైనా పాటుపడతామని ఈ సందర్భంగా ముఖ్య



నేతలు రాష్ట్రంపై దేశంపై అభివృద్ధి కోసం డిమాండ్ చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ నిరుపేదల జాబితాను రూపొందించి అందుబాటులో ఉంచితే తగిన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షులు సుంకుజు కృష్ణమాచారి అధ్యక్షతన జరగగా కుందారం గణేశా చారి తాటికొండ శ్రీరాముల చారి గంధాల శ్రీనివాస చారి పరిపూర్ణాచారి యువజన అధ్యక్షులు నాగారం భాస్కరాచారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యం మనది - రాజ్యాధికారం మనది

**-బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):

వరంగల్ బీసీ యుద్ధభేరి విజయవంతం చేసిన బీసీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధ అని భూమన్న యాదవ్ లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బీసీ యుద్ధభేరి బహిరంగ సభ వరంగల్ జిల్లా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో లో జరిగిన బీసీ జేఏసీ యుద్ధభేరి బహిరంగ సభకి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఎంపీ ఆర్ కృష్ణయ్య యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అయ్యారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపిఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలందరూ ఏకం కావాలి అని రాజ్యాధికారం దిశగా బీసీలందరూ సమైక్యంగా నడవాలని అధిక జనాభా ఉన్న బీసీలు రాజకీయ రంగంలో ముందుకు సాగాలని అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ బీసీలను చిన్న చూస్తున్న అగ్రవర్గాలకు బుద్ధి చెప్పాలని బీసీ లందరూ ఏకమై రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని బీసీల పేరుతో అది అగ్రవర్ణాలు అభివృద్ధికి ముందుకు వెళుతున్నారు.బీసీలను అనగదొక్కుతూ కాబట్టి బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం దిశగా ముందుకు నడవాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా సభ వేదిక సమక్షంలో పిలుపునిచ్చినారు ఎమ్మెల్సీ తీన్మారు మల్లన్న సభ సమక్షంలో బీసీ





నాయకులందరి ఐక్యంగా ఉండి రానున్న ఎమ్మెల్సీ స్థానిక ఎలక్షన్లు ప్రతి ఒక్కరు బీసీలు పాల్గొని రాజకీయంలో ముందుకు పోవాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ... బీసీలంతా ఐక్యమై బీసీల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మన గొంతులను గట్టిగా లేవనెత్తి బీసీల రాజ్యం సాధించుకోవాలని దీనికోసం ప్రతి బీసీ నాయకుడు ముందడుగు వేసి ప్రజలను మేలుకొలిపి బీసీల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు. రాజ్యం మనది రాజ్యాధికారం మనది అని బీసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బోయిని తిరుపతి యాదవ్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు పాయవేనికి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్ సేవా సంఘ్ నూతన కమిటీ

**-ప్రకటించిన సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే**

ముషీరాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :



జన్ సేవా సంఘ్ మేడ్చల్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జనసేన సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జన్ సేవా సంఘ్ శ్రీకాంత్ పాండే అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మేడ్చల్ ఉపాధ్యక్షుడిగా సంతోష్ పాండే, కో-ఆర్డినేటర్లుగా కపిరాజ్ సింగ్ను, సుజీత్ సింగ్ లను నియమించినట్లు తెలిపారు. కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఆర్.పి.సింగ్, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ మదన్ లాల్ రావల్, మేడ్చల్ జోన్ జోనల్ ప్రెసిడెంట్ లక్ష్మీ చౌబే, సీనియర్ సభ్యుడు శ్రీకాంత్ పాండే పర్యవేక్షణలో కమిటీలో మార్పులు చేస్తూ సభ్యత్వ పునరుద్ధరణ, సభ్యత్వాన్ని పెంచడంపై సభ్యులందరితో చర్చ జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆర్.పి.సింగ్, మదన్ లాల్ రావల్, సికందర్ సింగ్, అల్లావుద్దీన్, దినేష్ రజక్, అశోక్ ప్రసాద్, భోలా సింగ్, ఆర్.కె.సింగ్, విక్కీ రాజ్, అమిత్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

**- జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు**
**- స్వామీజీ కరకమలములచే చిన్నారులకు అక్షరాభ్యాసం**



యాచారం, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):

శ్రీ శ్యామల నవరాత్రుల్లో భాగంగా నందివనపర్తి జ్ఞాన సరస్వతి దేవాలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతీ దేవికి పూజలు నిర్వహించిన అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పూజ్యశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ కరకమలములచే 450 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులచే శ్రీ సరస్వతీ మహా హోమం నిర్వహించారు. అక్షరానికి అది దేవతైన సరస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా పూజించాలని వసంత పంచమి నాడు సరస్వతి అమ్మవారిని ఆరాధించడం వల్ల అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చని స్వామీజీ పేర్కొన్నారు. చిన్నారుల శ్రేయస్సు కై స్వామీజీ కరకమలములచే సంకల్ప ధ్వజావిష్కరణ చేశారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్, రాఘవేంద్ర శర్మ, జలంధర్, నిఖిల్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లంతా తమ వివరాలను పరిశీలించుకోవాలి

**- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**
**-నోటీసు బోర్డుల్లో అనుబంధ ఓటరు జాబితాల ప్రదర్శన**



యాచారం, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):

ఓటరు జాబితాల్లో నమోదైన అన్ని వివరాలను ఓటర్లు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ మేరకు త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు అందుబాటులో ఉండేలా అనుబంధ ఓటరు జాబితాలను ప్రదర్శనకు ఉంచారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తోపాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులచే అనుబంధ ఓటరు జాబితాలను నోటీసు బోర్డుల్లో ప్రదర్శనకు ఉంచారు. ఓటర్లంతా తమ వివరాలను పరిశీలించుకోవాలని ఇందుకోసమే జాబితాలను ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో చెప్పారు. సూపరిండెంట్ శైలజ, పంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితాల ప్రదర్శనలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి వారి 54 వ బ్రహ్మోత్సవం కళ్యాణ మహోత్సవంలో

-పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయంలో నిర్వహించిన 54 వ బ్రహ్మోత్సవం కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ చారి, రవీందర్ రెడ్డి, రాజు, వెనుగౌడ్, సునీత, డివిజన్ అధ్యక్షులు గణేష్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, యువజన సీనియర్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, ఆర్ .కె, అఖిల్, రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని కార్మిక శాఖ అధికారులు. ఖాళీ కుర్చీలు. దర్శన భాగ్యం లేని అధికారులు

-మధ్యాహ్నం 2 గంటల వరకు విధులకు హాజరుకాని అధికారులు

కల్హే ర్.3: ఫిబ్రవరి ప్రజా జ్యోతి..



రంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ పట్టణంలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయం అధికారులు మధ్యాహ్నం 2 గంటలయినా విధులకు హాజరుకాలేరు. ఉదయం 10:30 నిమిషాలకు విధులకు రావాల్సిన సహాయ కార్మిక అధికారి గిరిరాజు,జూనియర్ అసిస్టెంట్




సాయిలులు సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు కూడా కార్యాలయానికి రాలేరు.వీళ్లిద్దరు చుట్టం చూపుగా విధులకు రావడం వల్ల వివిధ పథకాల లబ్దిదారులు,కొత్త లేబర్ కార్డ్ దరఖాస్తు దారులు మండలాలకు చెందిన కర్షక కార్మిక సోదరులు నెలలు,రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కార్యాలయంలో కేవలం అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రమే ప్రతిరోజు దర్శనమిస్తున్నారు.ఈ విషయం జిల్లా అధికారులతో మాట్లాడుదామని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.ఇప్పటికైనా రాష్ట్ర కమిషనర్ జోక్యం చేసికొని స్థానిక కార్యాలయం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు. కార్మికులు. కోరుతున్నారు.

# చేవెళ్ల ఎంపీటీసీ స్థానాల జాబితా విడుదల





చేవెళ్ల ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చేవెళ్ల మున్సిపాలిటీ గెజిట్ విడుదలైన అనంతరం 12 ఎంపీటీసీ స్థానాలకు ఫైనల్ లిస్ట్ ను చేవెళ్ళ ఎంపిడిఓ హిమ బిందు విడుదల చేశారు. 1ఎంపీటీసీ తంగడపల్లి గ్రామం, 2. ఎంపీటీసీ అంతారం గ్రామంలో కౌకుంట్ల, హస్తేపూర్. 3.ఎంపీటీసీ న్యాలట గ్రామంకు సింగప్పగూడ, తలారం, 4.ఎంపీటీసీ ఎన్కేపల్లి గ్రామంకు ఈర్లపల్లి, కమ్మెట, గొల్లగూడ. 5.ఎంపీటీసీ ముడిమ్యాల గ్రామంకు రావులపల్లి, కుమ్మెర, గొల్లపల్లి. 6.ఎంపీటీసీ ఆలూరు గ్రామంను రెండు ఎంపీటీసీ స్థానాలు ఆలూరు 1 ఆలూరు 2. 8.ఎంపీటీసీ చన్ వెల్లి గ్రామంలో బస్తేపూర్, మీర్జాగూడ. 9.ఎంపీటీసీ ఖానాపూర్ గ్రామంలో నాన్చెరు, రేగడి ఘనాపూర్, దేవరంపల్లి. 10.ఎంపీటీసీ కందవాడ గ్రామంలో పల్గుట్ట, మల్లారెడ్డి గూడ. 11.ఎంపీటీసీ అల్లవాడ గ్రామంలో పామేనా. 12. ఎంపిటిసి గుండాలతో కలిపి మొత్తం 12 ఎంపీటీసీ స్థానాల జాబితా విడుదల చేశారు. ఎంపీడీవో కు గొల్లపల్లి గ్రామస్తుల ఫిర్యాదు ఎంపిటిసి ముడిమ్యాల గ్రామం స్థానాన్ని తొలగించి ఎంపిటిసి గొల్లపల్లి గ్రామంను ఎంపీటీసీ స్థానంగా గుర్తించాలని గొల్లపల్లి గ్రామస్తులు ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, మాజీ యం.పి.టి.సి,కె.సత్యం గౌడ్, మాజీ సర్పంచులు చంద్రారెడ్డి, నాయకులు గాజులగూడెం చందు, గుర్రాలరాజిరెడ్డి, కావలి రాజు, కావలి గణేష్, బి.యాదయ్య, క్రిష్ణ, గోపాల్, చాకలి శ్రీనివాస్, కుమ్మరి రామకృష్ణ పెంటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికితీసే ట్రైలర్ మేకింగ్ పోటీ

03 ఫిబ్రవరి 2025 ఎ పీఐబి ఢిల్లీ

ఢిల్లీలోని గురు తేగ్ బహదూర్ నాలుగో శతాబ్ది ఇంజినీరింగ్ కళాశాలలో (జీటీబీ4సీఈసీ) గత వారం నిర్వహించిన "ట్రైలర్ మేకింగ్ పోటీ" సృజనాత్మకతకు వేదికగా నిలిచింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీ ఫైనల్‌కు దారి చూపే ముఖ్యమైన అంకంగా ఇది నిలిచింది. ఈ పోటీని భారత వాణిజ్య మరియు పరిశ్రమల సమాఖ్య (ఎఫ్ఐసీసీఐ) మరియు రిస్కిల్ నిర్వహించగా, సమాచార %౦% ప్రసార మంత్రిత్వ శాఖ మద్దతునిచ్చింది. నెట్‌ఫ్లిక్స్ ఈ పోటీలో సృజనాత్మక భాగస్వామిగా ఉండగా, జీటీబీ4సీఈసీ విద్యా భాగస్వామిగా వ్యవహరించింది. సృజనాత్మకతకు వేదిక నెట్‌ఫ్లిక్స్ సృజనాత్మక సమానత్వ నిధి మద్దతుతో తరంగాలు 2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న "ట్రైలర్ మేకింగ్ పోటీ" యువ సినీ ప్రియులకు వీడియో సంకలనము, కథా నిర్మాణము, ట్రైలర్ తయారీ వంటి రంగాల్లో నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.ఈ పోటీ ద్వారా విద్యార్థులకు నెట్‌ఫ్లిక్స్ కంటెంట్ గ్రంథాలయం ఆధారంగా ట్రైలర్లను రూపొందించే అరుదైన అవకాశం లభిస్తోంది. ఈ కార్యక్రమంలో మూడు నెలల శిక్షణా శిబిరం నిర్వహించబడుతుందని, ఇందులో పాల్గొనేవారు ట్రైలర్ మేకింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.




బహుమతులు & గుర్తింపు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికేట్ అగ్ర 50 మందికి ప్రతిభా ప్రమాణపత్రం తోపాటు ఎఫ్ఐసీసీఐ & నెట్‌ఫ్లిక్స్ నుండి ప్రత్యేక గుర్తింపు అగ్ర 20 విజేతలకు ట్రోఫీలు, ప్రత్యేక మర్చండైజ్ వీరు వేవ్స్ 2025 కార్యక్రమంలో పాల్గొని పరిశ్రమ నిపుణులతో ముమ్మర చర్చలు చేసే అవకాశం ఈ పోటీ యువ సృజనకారులకు సృజనాత్మక అనుభూతిని అందించడంతో పాటు, వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే అవకాశాన్ని కల్పిస్తోంది.

# జాతీయ స్థాయి సీనియర్ టైక్వాండో ఛాంపియన్ షిప్ లో ప్రతిభ చాటి,బంగారు పథకం సాధించిన జిల్లా క్రీడా కారుడు

గద్వాల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):



జనవరి నెలలో 27,28,29,30 తేదీలలో హైదరాబాద్లో జరిగిన 40వ,జాతీయ స్థాయి సీనియర్ టైక్వాండో ఛాంపియన్ షిప్ లో జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ పట్టణం ఎర్ర మట్టి వీధికి చెందిన రాజ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.ఈ జాతీయ స్థాయి పోటీలలో 24 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ విభాగం లో గోల్డ్ మెడల్ సాధించిన రాజ్ కుమార్ ను తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ శ్రీ హరి తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ మూట శ్రీనివాస్ అభినందించడం జరిగింది.రాజ్ కుమార్ తండ్రి ఎర్రమట్టి వీధి బోయ పాలెం నర్సింలు (రియల్ ఎస్టేట్ వ్యాపారి),మరియు అన్న ఎర్ర మట్టి వీధి రాజు గోల్డ్ మెడల్ సాధించినందుకు ఆనందించారు.

# ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

**-డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని బొమ్మల గుడి రోడ్డు నుండి కుంట్లూర్ రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గం ఎన్నో సంవత్సరాల నుండి మట్టి రోడ్డు మార్గంగా ఉన్న సమస్యను ఇచ్చిన మాట ప్రకారంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

వివిధ కాలనీలకు దుర్గా నగర్, విష్ణు నగర్ కాలనీ, శివం హిల్స్ కాలనీ వద్ద నుండి ప్రగతి నగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ వరకు పూర్తిగా రోడ్డును వేసేందుకు వ్యయం రూ:- 23. లక్షలతో రోడ్డు పనులను చుట్టుపక్కల ఉన్న వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా జటిలమైన సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గత పాలకులు ఈ రోడ్డు సమస్యను అసలు పట్టించుకునే వాళ్లు కాదు. అదేవిధంగా ఈ రోడ్డు వేయడానికి ఎన్నో సమస్యలు ఉన్నాయని తప్పించుకునే ప్రయత్నం చేశారే తప్ప సమస్య పరిష్కరించలేదు కానీ కార్పొరేటర్ మాత్రం పట్టు వీడని విక్రమార్కుడిలా ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రోడ్డును పూర్తి చేసినందుకు మేము అందరం ఎప్పటికి రుణపడి ఉంటామని వివిధ కాలనీ సంక్షేమ సభ్యులందరూ 100 నుండి 200 పైగా కాలనీవాసులందరూ కలిసి అక్కడికి వచ్చి కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా శాలతో సన్మానించారు. దిన దిన అభివృద్ధి చెందుతున్న శివారు ప్రాంతమైన చుట్టుపక్కల కాలనీవాసుల ఇబ్బందులను తెలుసుకొని, స్వయంగా నేను ప్రయాణించేటప్పుడు కూడా ఎంతో ఇబ్బందికరంగా ఉందని అధికారులకు విన్నవించి రోడ్డును నిర్మించడానికి ప్రత్యేక నిధులు తెప్పించి వేయించడం జరిగిందని తెలియజేశారు. పోయిన సంవత్సరం ఏడో నెలలో ప్రత్యేకంగా జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ కేశవ్ పాటేల్ మార్నింగ్ వాక్ లో భాగంగా సమస్యల పరిష్కారానికి డివిజన్లో పర్యటించాలని వారిని స్వయంగా ఇక్కడికి తీసుకువచ్చి రోజు ఉదయం - సాయంత్రం స్కూల్ బస్సులు మరయు వివిధ కాలనీవాసులు ప్రయాణించే ప్రధానమైన రోడ్డు అని వివరించి, నా స్వయంకృషితో నూతన రోడ్డును నిర్మించాలని నిధులు మంజూరు చేయించి వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గా నగర్,శివం హిల్స్, ప్రగతి నగర్, ఆకాష్ నగర్, పవనగిరి కాలనీ,ప్రియదర్శిని కాలనీ,విష్ణు నగర్, రాజ రాజేశ్వరి కాలనీ,విజయనగర్ కాలనీ మరయు వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు మరయు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని బొమ్మల గుడి రోడ్డు నుండి కుంట్లూర్ రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గం ఎన్నో సంవత్సరాల నుండి మట్టి రోడ్డు మార్గంగా ఉన్న సమస్యను ఇచ్చిన మాట ప్రకారంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల



నర్సింహ్మా రెడ్డి వివిధ కాలనీలకు దుర్గా నగర్, విష్ణు నగర్ కాలనీ, శివం హిల్స్ కాలనీ వద్ద నుండి ప్రగతి నగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ వరకు పూర్తిగా రోడ్డును వేసేందుకు వ్యయం రూ:- 23. లక్షలతో రోడ్డు పనులను చుట్టుపక్కల ఉన్న వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా జటిలమైన సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గత పాలకులు ఈ రోడ్డు సమస్యను అసలు పట్టించుకునే వాళ్లు కాదు. అదేవిధంగా ఈ రోడ్డు వేయడానికి ఎన్నో సమస్యలు ఉన్నాయని తప్పించుకునే ప్రయత్నం చేశారే తప్ప సమస్య పరిష్కరించలేదు కానీ కార్పొరేటర్ మాత్రం పట్టు వీడని విక్రమార్కుడిలా ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రోడ్డును పూర్తి చేసినందుకు మేము అందరం ఎప్పటికి రుణపడి ఉంటామని వివిధ కాలనీ సంక్షేమ సభ్యులందరూ 100 నుండి 200 పైగా కాలనీవాసులందరూ కలిసి అక్కడికి వచ్చి కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా శాలతో సన్మానించారు. దిన దిన అభివృద్ధి చెందుతున్న శివారు ప్రాంతమైన చుట్టుపక్కల కాలనీవాసుల ఇబ్బందులను తెలుసుకొని, స్వయంగా నేను ప్రయాణించేటప్పుడు కూడా ఎంతో ఇబ్బందికరంగా ఉందని అధికారులకు విన్నవించి రోడ్డును నిర్మించడానికి ప్రత్యేక నిధులు తెప్పించి వేయించడం జరిగిందని తెలియజేశారు. పోయిన సంవత్సరం ఏడో నెలలో ప్రత్యేకంగా జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ కేశవ్ పాటేల్ మార్నింగ్ వాక్ లో భాగంగా సమస్యల పరిష్కారానికి డివిజన్లో పర్యటించాలని వారిని స్వయంగా ఇక్కడికి తీసుకువచ్చి రోజు ఉదయం - సాయంత్రం స్కూల్ బస్సులు మరయు వివిధ కాలనీవాసులు ప్రయాణించే ప్రధానమైన రోడ్డు అని వివరించి, నా స్వయంకృషితో నూతన రోడ్డును నిర్మించాలని నిధులు మంజూరు చేయించి వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా నగర్,శివం హిల్స్, ప్రగతి నగర్, ఆకాష్ నగర్, పవనగిరి కాలనీ,ప్రియదర్శిని కాలనీ,విష్ణు నగర్, రాజ రాజేశ్వరి కాలనీ,విజయనగర్ కాలనీ మరయు వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు మరయు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్ని శ్రీ గుంటి రంగస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**



నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని కర్ని గ్రామ సమీపంలో వెలసిన శ్రీ గుంటి రంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామి వారి ప్రధాన ఆలయం వరకు పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన రథోత్సవం మంగళవారం సాయంత్రం 6 గంటలకు, కళ్యాణోత్సవం ఉదయం 10 గంటలకు జరగనుంది. అలాగే బుధవారం సాయంత్రం 6 గంటలకు పాల ఉట్ల ఉత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు ఆలయ ఆవరణలో ఎద్దుల బండి గిర్క పోటీలను నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు వేలాదిగా తరలిరానున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# డప్పుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తాం

**-హలో మాదిగ చలో హైదరాబాద్ గోడపత్రికలు విడుదల**



**యాచారం, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):**

డబ్బుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులను ఓడిస్తామని హలో మాదిగ చలో హైదరాబాద్ కు డప్పు కళారూపాలతో వేలాదిగా తరలాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 7న హైదరాబాద్లో జరగనున్న వేయి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ ఆధ్వర్యంలో హలో మాదిగ చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు. రాజకీయాలకు అతీతంగా మాదిగలంతా కళారూపాల ప్రదర్శన ద్వారా గళం విప్పుతూ కదం తొక్కుతూ మహా ప్రదర్శనలో పాల్గొని సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆపదలోను చేదోడు వాదోడుగా నిలిచిన స్నేహం

**-స్నేహితురాళ్ళకు తోటి స్నేహితుల ఆర్థిక సాయం**



**యాచారం, ఫిబ్రవరి 03 (ప్రజాజ్యోతి):**

ఆపదలో ఉన్న స్నేహితురాళ్లకు సైతం స్నేహితుల చేదోడు వాదోడు అండగా నిలిచింది. మాల్ జడ్పీ హైస్కూల్లో 2008 - 2009 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన జంగమ్మ, సునీత భర్తలు మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న నాటి పదవ తరగతి స్నేహితులు ఇరువురి కుటుంబాలను ఆర్థికంగా ఎలాగైనా ఆదుకోవాలన్న సంకల్పంతో వారందరి సహకారంతో రూ. 40 వేలు పోగు చేశారు. సోమవారం జంగమ్మ, సునీతను స్నేహితులంతా పరామర్శించి చెరో రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు ఉంటాయని స్నేహితులు చెప్పారు. తమ కుటుంబాలకు అండగా నిలిచిన జంగమ సునీత మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. నాటి పలువురు విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ భీమా మక్తల్ ఆధ్వర్యంలో సోమవారం లైన్స్ క్లబ్ భవనం నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని లయన్ క్లబ్ అధ్యక్షులు డివి చారి తెలిపారు. మెగా కంటి వైద్య శిబిరంలో దాదాపు 60 మందికి కంటి పరీక్షలు చేయగా 30 శ్రస్త చికిత్స కేసులు నమోదయాయని వారిని విజన్ డిస్టిక్ చైర్పర్సన్ కదుమూరు శ్రీనివాస్ సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందులు, కళ్లద్దాలు ఇస్తామని ఈనెల కంటి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈ ప్రాంతవాసులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో లైన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ కుమార్, పాస్ట్ రీజియన్ చైర్పర్సన్ ఎస్ రమేష్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్ అంబదాస్ రావు ,లయన్ సభ్యులు కట్ట వెంకటేష్,కంటి వైద్య నిపుణులు ప్రమోద్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**-బీజేపీ కల్వకుర్తి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్...**

**-బీజేపీ జిల్లెల్ల గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...**



కల్వకుర్తి, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):

బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని బీజేపీ కల్వకుర్తి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అధ్యక్షతన బీజేపీ జిల్లెల్ల గ్రామ నూతన కమిటీని కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా రాచకొండ ఆనంద్,ప్రధానకార్యదర్శి నాప శివసేన కురుమ, ఉపాధ్యక్షులుగా నాప బిక్షపతి, ఎముక రామకృష్ణ, కార్యదర్శులుగా నాప ఆంజనేయులు,మల్లేష్,శివ, నరేష్,అంజి,సోషల్ మీడియా ఇంచార్జీగా కొప్పుల శివశంకర్ లు ఎన్నికైనట్లు మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు పవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ గట్టు తిమ్మప్ప జాతర ఉత్సవాలు









**-వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి ఊరేగింపు**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో పచ్చని పంట పొలాల మధ్యలో నల్లని కొండపై కొలువైన భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలవబడే శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర ఉత్సవాలలో భాగంగా తొలి రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు ఇంటిలో శ్రీ వెంకటేశ్వరస్వామి, లక్ష్మీ, పద్మావతుల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల గుండా గ్రామస్తులచే కోలాటం మరియు అడవుల భజనలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ ఆలయం వరకు చేరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు కృష్ణానది నుండి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఈనెల 03 నుండి 06 వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవాలు కొనసాగుతాయని జాతర ఉత్సవాలలో తొలిరోజు స్వామివారి పల్లకి సేవతో సాయంత్రం ఆరు గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి ప్రభోత్సవం వైభవంగా కొనసాగిందన్నారు. నేడు రథసప్తమిని పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం,తులసి, పుష్పార్చన మరియు 11 గంటలకు శ్రీ లక్ష్మీ, పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించడం



జరుగుతుందని అదేవిధంగా సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండుగ జరుగునని, 05 బుధవారం నాడు పాలఉట్ల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు స్వామి వారి జాతర ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, సాక్షి రిపోర్టర్ బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి శంకర్,సత్యనారాయణ,విశ్వనాథ్, లక్ష్మయ్య, సౌరప్ప,మహిళలు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పై సత్వర పరిష్కారానికి కృషి:జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

గద్వాల ఫిబ్రవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):



వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి పోలీస్ అధికారులు కృషి చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ,ఎస్పీ కార్యాలయానికి వివిధ సమస్యల పై వచ్చిన 08 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య ,గద్వాల సీఐ టి శ్రీను పాల్గొన్నారు.సోమవారం ప్రజావాణిలో వచ్చిన 08 ఫిర్యాదులులో భూ వివాదాలకు సంబంధించి -02,అన్నదమ్ముల గొడవలకు సంబందించి 01,భర్త వేధింపులకు సంబందించి 01,ఇతర అంశాలకు సంబంధించి -04 పిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

# శ్రీ గట్టు తిమ్మప్ప స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు





**-స్వామివారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయంగా కొనసాగాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో కొలువైన భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలవబడే శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. జాతర ఉత్సవాలలో తొలి రోజు నిర్వహించిన పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని స్వామివారికి సమర్పించే పట్టు వస్త్రాలను తలపై పెట్టుకొని గ్రామ పురవీధుల గుండా స్వామివారి కొండపైకి చేరుకున్నారు. అనంతరం శ్రీ గట్టు తిమ్మప్ప స్వామివారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎంతో విశిష్టతగల భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలవపడే శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలకు ప్రతిఏటా శాసనసభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించే విధంగా నేటి నుంచి ప్రారంభం కావాలని ఇది ఒక సాంప్రదాయంగా కొనసాగే విధంగా అందరూ కూడా భావించాలని ఆయన అన్నారు. మన ప్రాంతంలో ఎంతో విశిష్టత గల మహిమగల అతి పురాతనమైన దేవాలయాలు ఎన్నో ఉన్నాయని వాటన్నిటినీ కూడా మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని, నేటి నుంచి ప్రారంభమైన శ్రీ శ్రీ గట్టు తిమ్మప్ప స్వామి జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించే విధంగా ఆలయ కమిటీ సభ్యులు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, సాక్షి రిపోర్టర్ బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి శంకర్, సత్యనారాయణ, విశ్వనాథ్,లక్ష్మయ్య, సౌరప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, నాగరాజ్, శేఖర్, రాజేందర్ మహిళలు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారం





**-ఐదు రోజులుగా ప్రజలపై తిరగబడుతున్న వైనం**

**-కుక్కకాటుతో బెంబేలెత్తుతున్న జనం**

**-పట్టించుకోని మున్సిపల్ అధికాలు,సిబ్బంది**

**నాగర్ కర్నూల్,(టౌన్) జనవరి 03 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వీధి కుక్కలు ఎండలు తీవ్రం కాకముందే స్వైర విహారం చేస్తున్నాయి.గత శనివారం రాత్రి పట్టణంలోని సంజయ్ నగర్ కాలనీ ప్రధాన రహదారిపై ఓ వృద్ధుడిని సుమారు 10 వీధి కుక్కలు వెంబడించి గాయపర్చాయి.గాయాల పాలైన వృద్ధుడికి తీవ్ర రక్త ప్రస్తావం కావడంతో స్థానికులు 108 సహాయంతో పట్టణం లోని జిల్లా ఆస్పత్రికి తరలించారు.అదేరోజు రాత్రి షాలిఖాన్ వీధిలోని సల్మాన్ అనే వ్యక్తి కూతురు మాహియా ఫిర్దోస్ (05) ఇంటిముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి.అదేవిధంగా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో షకీరా బేగం అనే మహిళను వీది కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి,గత ఐదు రోజుల క్రితం మొబైల్ ఫోన్ మెకానిక్ మహమ్మద్ కూతురిని సైతం వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.సహజంగా ఎండాకాలం లో ఎండలు తీవ్రమైనప్పుడు ఎండలకు కుక్కలు పిచ్చెక్కి మనుషులపై ధాడులు చేయడం సహజం,కానీ వేసవి ప్రారంభమవుతున్న క్రమంలోనే కుక్కలు దాడి చేస్తుండడం ప్రజలను కలవరపెడుతుంది.పట్టణం లోని ప్రతి వీధిలో వందల సంఖ్యలో వీధి కుక్కలు, సంచరిస్తున్నందున ఇళ్ల నుంచి బయటికి వెళ్లాలంటే పెద్దలు పిల్లలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.వీధి కుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించడం మాత్రమే శరణ్యంగా మారింది.ఈ అంశంపై ప్రభుత్వం,మున్సిపాలిటీ అధికారులు,జిల్లా స్థాయి అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నుంచి కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.







# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న వ్యాసరాజ మఠం పీఠాధిపతి



# మిడ్జిల్ లో ఘనంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



**జడ్చర్ల ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారము మిడ్జిల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో భారీ కేక్ ను ఏర్పాటు చేసి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ మాజీ ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై తొలి రాజీనామా చేసి రాష్ట్రం సిద్ధించడంలో తనదైన ముద్ర వేస్తూ రాష్ట్ర సిద్ధించాక నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గం గా నిలిచేలా అభివృద్ధి పనులు చేసి నిరంతరం ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా ప్రజల మనిషిగా పేరుపొందిన లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను సంబురంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నిండు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కి మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుధా బాల్రెడ్డి జంగారెడ్డి నారాయణరెడ్డి జైపాల్ రెడ్డి నవీన్ చారి భీమ్ రాజ్ బంగారు వరుణ్ రాజ్ భాస్కరాచారి కర్ణాకర్ రెడ్డి గంజి శేఖర్ రాఘవేందర్ శ్రీనివాసులు రవీంద్ర జగన్ తదితరులు పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిల క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని వ్యాసరాజ మఠం పీఠాధిపతులు,విద్యా మనోహర తీర్థ శ్రీపాదుల వారు సోమవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు అర్చకులు స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో స్వామీజీ పూజలు నిర్వహించారు.పీఠాధిపతులకు ఆలయ చైర్మన్ సన్మానించి తిమ్మప్ప స్వామి చిత్రపటాన్ని చరిత్ర పుస్తకం అందజేసి స్వామీజీ ఆశిస్సులు పొందారు.



# పాఠ్యపుస్తకాలు కిట్ల పంపిణీ

**-చిన్నారులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్**

**-ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి**

**-సేవా దృక్పథంతో నాణ్యమైన విద్య**

**జహీరాబాద్, ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి న్యూస్ )**



పట్టణ కేంద్రంలోని స్థానిక మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో సోమవారం వసంతపంచమి సందర్భంగా జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ చిన్నారులకు, పలకలు, నోట్ బుక్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... మాణిక్ ప్రభు హై స్కూల్ సేవా దృక్పథంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నరాన్నారు. మాణిక్ ప్రభు హై స్కూల్ కరస్పాండెంట్ రాష్ట్ర అవార్డు గ్రహీత వెంకటయ్య గారి కృషి నేటి తరానికి ఆదర్శం గా తీసుకోని ముందుకు సాగాలన్నారు. మాణిక్ ప్రభు స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉన్నారని తెలియ జేశారు. ఉపాధ్యాయులు మైరుగేనా విద్యను విద్యార్థులకు అందించడం అభినందనీయమని అన్నారు. పిల్లలు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. మన ఆశయా లను సాధించడానికి ఆహర్నిశలు కష్ట పడాలని పేర్కొన్నారు.వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం విద్యాభ్యాసం మొదలుపెడితే ఉన్నత విద్యావంతులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత మాణిక్ ప్రభు స్కూల్ స్థాపకుడు వెంకటయ్య, మధు సూదన్, శివశంకర్, అరుణ, రాజేశ్వరి, మాణిక్యమ్మ, సువర్ణ, స్వరూప, కల్పనా లక్ష్మి నాగలక్ష్మి, సంగీత శ్రీదేవి సోనీ రజిత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపులో రాష్టానికి తీవ్ర అన్యాయం

## నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి.



**నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 3:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడంతో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రం లో టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి,నిధుల కేటాయింపులో అన్యాయం చేసిన మోది ప్రభుత్వం తిరుకు నిరసన కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు టీజీ ఐఐసి ఛైర్మెన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి వేల కోట్లు పన్ను రూపంలో కేంద్రానికి కడుతున్నప్పటికీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. కేంద్రం ఈ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రానికి ఇచ్చింది గుండు సున్న మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనే కక్షతో రాష్ట్రానికి నిధులు కేటాయించడం లేదని అన్నారు. ఇలాగే కొనసాగితే మోడీ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముంతాజ్ సెట్, రమేష్ చౌహాన్, పండరి ,పల్లవి పరుశురాం మాజీ సర్పంచ్,మరియు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దా ఎత్తున పాల్గొన్నారు.

# బడ్జెట్పై నిరసన తెలిపిన సిపిఎం పార్టీ

**(ప్రజా జ్యోతి) వంగూర్ ఫిబ్రవరి 3**



కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2025-2026 సంవత్సరానికి ప్రవేశపెట్టిన దేశ ఇన్బడ్జెట్ కార్పోరేట్ బడా బాబులకు అనుకూలంగా ఉన్నటువంటి బడ్జెట్, కానీ పేదల కోసం పెట్టినటువంటి బడ్జెట్ కాదని దీన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)సిపిఎం వంగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బ్యాంక్ చౌరస్తాయందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు, వంగూరు మండల కార్యదర్శి బి బాలస్వామి, సిఐటియు మండల కార్యదర్శి బి శివరాములు పాల్గొని మాట్లాడుతూ దేశ బడ్జెట్ కాకులను కొట్టి గద్దెలకు పంచినట్టుగా పేదలను కొట్టి పెద్దలకు (అంబానీ ఆదానీలకు) అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ఉందని బిజెపి ప్రభుత్వం పేదలను విస్మరించిందని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండి తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ గుండు సున్నా తప్ప మిగిలిన బడ్జెట్ లేదని అన్నారు బిజెపి ఎంపీలు రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా సమాధానం చెప్తారో అని విమర్శించారు దేశం వెలుగుతుందని చెప్పి బిజెపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్న బడ్జెట్లో మాత్రం జీరో. బీహార్ ఢిల్లీ రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయించడం ఎందుకంటే రాబోయే కాలంలో ఆ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి అక్కడ ఎక్కువ బడ్జెట్ కేటాయించి మళ్లీ అధికారంలోకి రావాలని ఆలోచన మిగతా రాష్ట్రాలకు మాత్రం పట్టించుకునే పరిస్థితి లేదు ఇప్పటికే ఉపాధి హామీ పథకానికి రెండున్నర కోట్లు కేటాయిస్తే ప్రతికూలికి చేతినిండా పని కల్పించవచ్చని కానీ అందులో బడ్జెట్లో సగం కూడా కేటాయించకపోవడం అంటే వలసలను ప్రోత్సహిస్తుందని అర్థం. దీనికి కారణం బిజెపి అని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర మంత్రులు వెంటనే జోక్యం చేసుకొని బడ్జెట్లు కేటాయింపులు చేపట్టాలని సిపిఎం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏ రమేష్ ,శివ ,మహేష్ ,నిరంజన్, బాలయ్య ,సిపిఎం నాయకులు గువ్వ చంద్రయ్య, మన్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు






**-భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ**

**-విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం**

**-1071 మంది లక్ష్మారెడ్డి అభిమానుల రక్తదానం**

**జడ్చర్ల : ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి**



జడ్చర్ల మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను జడ్చర్ల పట్టణంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా భారీగా తరలివచ్చారు. ముందుగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట నుండి ఫ్లైఓవర్ మీదుగా ప్రేమ్ రంగా గార్డెన్ వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో జడ్చర్ల పట్టణం గులాబీ మాయం గా మారింది. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని ప్రేమ రంగా గార్డెన్లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తనయుడు చార్లకొల స్వరూన్ రెడ్డి హాజరై స్థానిక నాయకులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరానికి బిఆర్ఎస్ శ్రేణులు లక్ష్మారెడ్డి అభిమానులు అనూహ్యంగా స్పందిస్తూ 1071 మంది రక్తదానం చేసి లక్ష్మారెడ్డి పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో లక్ష్మారెడ్డి అభిమానులు కేకులు కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలు ఆశ్రమాల్లో వృద్ధులకు దివ్యాంగులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పాల్గొనక పోయినా టిఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని 1071 యూనిట్ల రక్తదానం చేయడం పట్ల స్పందించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తన జన్మదినం సందర్భంగా తనపై అభిమానంతో రక్తదాన శిబిర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిఆర్ఎస్ శ్రేణులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రక్తదాన శిబిరంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పి ఎస్ సి ఎస్ చైర్మన్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత వైస్ చైర్మన్ సారిక మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి టిఆర్ఎస్ పార్టీ జడ్చర్ల మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి మిడ్జిల్ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ రాజాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పార్టీ శ్రేణులు నియోజకవర్గ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రజావాణి వినతులను సత్వరంగా పరిష్కారించాలి





**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి**

ప్రజావాణి వినతులను పరిష్కరించేందుకు సర్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల కోసం ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయంతో కలిసి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిశీలించి పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు సమస్యలు తీరుతాయని ఎంతో నమ్మకంతో దూర ప్రాంతాల నుంచి వస్తారని దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు ప్రజల సమస్యలకు సంబంధించి పరిష్కారాలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక తీసుకోవాలని ఎన్నారు. తమ లాగిన్ లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి వినతులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి




**-అభివృద్ధి పనులతో గ్రామ రూపురేఖలు మారాలి**

**-అధికారుల సమీక్షలో కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి**

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అభివృద్ధి పనులతో గ్రామ రూపురేఖలు మారాలని,నాణ్యతకు ప్రధాన్యత నివ్వాలని పెండింగ్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అధికారరులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు,తహసిల్దార్,ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగం పూర్తిగా చేయాలని, ప్రజాలకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అభివృద్ధి పనులను కొనసాగించాలని పనుల నాణ్యతను కాపాడాలని అధికారులను ఆదేశించారు.కొండ రెడ్డి పల్లి గ్రామాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆరోగ్యం,రోడ్లు,నీటిపారుదల, విద్యుత్,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,సోలార్ విద్యుదీకరణ,మిషన్ భగీరథ వంటి విభాగాల అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలని అన్నారు.అదేవిధంగా వాహన రాకపోకలకు సులభం చేయడానికి మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు 21 కోట్ల రూపాయలతో నాలుగు వరసల రహదారి నిర్మాణం పనులు,సెంటర్ లైటింగ్ వ్యవస్థను,18 కోట్ల తో డ్రైనేజీ వ్యవస్థను,సిసి రోడ్ల పనులను ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జివి రమేష్, మిషన్ భగీరథ,ఎలక్ట్రిసిటీ,సోలార్ విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జీపీ కార్మికులకు అసెంబ్లీ సమావేశాలలో కనీస వేతనం 26 వేలకు పెంచాలి

**-ఇతర సమస్యలు పరిష్కరించాలి**

**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**




**జహీరాబాద్, ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి న్యూస్ )**

గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెలా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారు. ఒక నెల నుండి నాలుగు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉండడంతో కార్మికులు ఏ రకంగా జీవనం కొనసాగిస్తారని, తక్షణమే ఈ అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం 26 వెలకు పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, 26 వేల వేతనం ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ వేతనాలు రాకపోవడంతో జీపీ కార్మికులు అప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో పాటు పెరుగుతున్న ధర కను గున%శీ%గా రాబోయే అసెంబ్లీ సమావేశా లలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని,ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, తదితర సమస్యల పరిష్కారం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ ) డిమాండ్ చేస్తుందని అన్నారు. లేనట్లయితే ఆందోళన తీవ్ర తరం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు యేసు, కృష్ణ, జయరాజు, శ్రీనివాస్, తదితరులున్నారు.

## కళ్ళకల్ గ్రామ పెద్దమ్మ ఆలయానికి గడప ప్రతిష్ట మహోత్సవం...

**- ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి**



**మనోహరాబాద్, ఫిబ్రవరి 03 ( ప్రజా జ్యోతి )**

మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్, గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయానికి సోమవారం, వసంత పంచమి పురస్కరించుకొని ముఖ్య అతిథులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, పెద్దమ్మ దేవాలయ గడప ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యారు. మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాలు ఎంతో ప్రాముఖ్యత అని గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దమ్మ దేవాలయం నిర్మించడం ఎంతో విశిష్టమని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరాటే మల్లేష్, వీరబోయిన నరేష్, వి రమేష్, ఉట్ల రమేష్, గంట సత్యనారాయణ, తదితర ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### హత్యకు గురైన మదన్ లాల్ కు నివాళులర్పించిన చిన్ననాటి స్నేహితులు



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 03:



శివ్వంపేట మండలంలోని టిక్యా దేవమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సామ్య తాండ లో హత్యకు గురైన మదన్ లాల్ కు చిన్ననాటి స్నేహితులు భారీ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. గాయకుడు అల్లిపూర్ రమేష్ పాటలు పాడుతూ ఆఖరి కన్నీటి వీడ్కోలు తెలిపారు. అందరితో కలిసి మెలిసి ఉండేవాడు. బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా కీలకంగా పనిచేసేవాడు అతను లేని లోటు తీరని ది అని స్నేహితులు తెలిపారు. హత్య పై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు. పలుకోనాలలో చుట్టుపక్కల వారిని విచారిస్తున్నారు. సీఐ రంగా కృష్ణ ఎస్సై మధుకర్ రెడ్డి, పోలీస్ బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

## భారీ మోసం

## ముగ్గురు నిందితుల అరెస్టు



జహీరాబాద్, ఫిబ్రవరి 03( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణంలో బంగారం,వెండి వ్యాపారాన్ని నడిపిస్తూ భారీ మోసం చేసిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కాశినాథ్ సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నాగుల కట్ట రోడ్డులో ఉన్న ఎస్ఎండి జ్యువెలర్స్ సిల్వర్, గోల్డ్ వర్క్ పేరుతో వెల్పలి శేఖ్ సమదాని బాష, అతని కుమారులు మహెభూబ్ బాషా, ఆఫ్రిది బాషా కలిసి బంగారం, వెండి వ్యాపారం నిర్వహిస్తున్నారు. కస్టమర్ల నుంచి బంగారం, డబ్బులు తీసుకుని ఆభరణా లు తయారు చేస్తామని నమ్మించి, గత రెండు సంవత్సరాలుగా డబ్బులను వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించు కున్నట్లు పోలీసులు గుర్తించారు. సమ దాని బాషా తన బావమరిది మహ్మద్ ఖాన్‌తో కలిసి వ్యాపారాన్ని మూసివేసి, షాపు షట్టర్లు అమ్మేసి కొంతమంది కస్టమర్లకు తిరిగి ఇచ్చి,మిగతా బాధితు లను మోసం చేసి వరంగల్‌కు పారి పోయారు. తాజాగా నిందితులు తమ సామాన్లు తీసుకోవడానికి జహీరాబాద్‌కు వచ్చారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఎస్ఐ కాశినాథ్ నేతృత్వంలో నిందితులను అదుపులోకి తీసుకుని మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసు కున్నారు. వీరు సుమారు రూ. 80 లక్షల మేర కస్టమర్లను మోసం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే వారు జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగలరు అని ఎస్ఐ కాశినాథ్ విజ్ఞప్తి చేశారు.

# ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి





**-ఆహార భద్రత అమలులో అధికారుల పాత్ర కీలకం**

**-అధికారుల సమీక్షలో కలెక్టర్ బాధావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి

జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని,ఆహార భద్రత నియమాల అమలులో అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అమరేందర్,ఫుడ్ సేఫ్టీ అధికారి, డిఎంహెచ్ఓ,డిఈఓ,డి డబ్ల్యూ ఓ,డి ఎస్ పి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బుధావత్ సంతోష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆహార భద్రత అవగాహనకు సంబంధించిన నియమ నిబంధనలను,ఆహార భద్రతా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని,ఆహార ఉత్పత్తులపై సమీక్షలు నిర్వహించడం, వ్యాపారాల్లో నాణ్యత నియమాలను అమలు చేయడం,ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార తయారీ మరియు విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా అధికారులు తనఖీలు చేయాలని, ఈ తనఖీలో ఆహార పదార్థాల నాణ్యత పరిశుభ్రత భద్రతను పరీక్షించాలని,ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా



లేని వ్యాపారాలక లైసెన్సులు రద్దు చేయాలని సంబంధిత శాఖల అధికారులు ఆహార భద్రత గురించి ప్రజలకు ఆహార వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించడానికి సరైన టెస్టింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేసుకొని విక్రయించే ఆహార పదార్థాలు సరైన ఆహార భద్రత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఎన్నికల నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలి





**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి ),03 ఫిబ్రవరి-2025

జిల్లాలో ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్క పొలిటికల్ పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థి తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. సోమవారం మెదక్ జిల్లా నిజాంపేట్ మండల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సంబంధిత తహసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని 21 మండలాల పరిధిలో గ్రాడ్యుయేట్ ( 22) టీచర్స్- (21) మొత్తం -43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ఈ ఎన్నికలకు బ్యాలెట్ పేపర్స్ ఉపయోగిస్తారని, అవసరమగు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను పొలిటికల్ పార్టీలు తప్పనిసరిగా సంబందిత ఆర్డీవోల దగ్గర అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భూములు ఇచ్చిన కుటుంబాల కు అర్హతను బట్టి ఒక ఉద్యోగం మరియు ఇంటి స్థలం కలెక్టర్ ప్రతీక్ జైన్ :





కొడంగల్ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్ :

పారిశ్రామిక పార్క్ కు భూములను ఇచ్చేందుకు సమ్మతి ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం తో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు,ం సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల్ మండలం హకీమ్ పేట్ గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు, ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఫారమ్-సి నోటిఫికేషన్ జారీచేసిన 60 రోజులకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు, పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగిందని, 218 మంది రైతులకు సంబంధించి హకీం పేట గ్రామంలో మొత్తం 351 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు, సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, రైతులు ఎలాంటి అపోహలకు తావునివ్వకూడదని ఆయన అన్నారు. ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలముతో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు, కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి , టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టి. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి

**-సరస్వతి తల్లికి ప్రత్యేక పూజ నిర్వహించిన**

**-బ్రిలియంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్**



బషీరాబాద్ జనవరి 3 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజు బ్రిలియంట్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి సందర్భంగా సరస్వతి తల్లి ఫోటోకి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ సార్ మాట్లాడుతూ సకల విద్య స్వరూప రాణి సరస్వతి అమ్మ వారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు విద్యార్థులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజకుమార్, జగదీష్, సవిత, మనసా, సుజాత, నాగమణి, మౌనిక, నందా భాయ్ అంబు భాయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసకార్యక్రమం నిర్వహించిన నవిన ఆదర్శ హైస్కూల్ కోడంగల్

**-వసంత పంచమి వేడుకలో భాగంగా**



కొడంగల్ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్ ::

శ్రీ పంచమి సరస్వతి దేవి జయంతి పురస్కరించుకొని, నవీన ఆదర్శ హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి పూజ నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష్, ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా సరస్వతి దేవి జయంతిని నిర్వహించారు అక్షరాభ్యాసం నిర్వహించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుంది అని ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు.

## అక్రమంగా కొనసాగిస్తున్న టి హెచ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకుడు శ్రీనివాస్**

తాండూర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:-

తాండూర్ పట్టణంలో అక్రమంగా కొనసాగుతున్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాల (టీహెచ్)పై చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు సోమవారం రోజు ఫిర్యాదు చేసినట్లు సిపిఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలో అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా కొనసాగిస్తూ విద్యార్థుల వద్ద నుండి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నరని పేర్కొన్నారు. విద్యార్థులను మోసం చేసి వారి జీవితాలతో చెలగాటమాడుతున్న టి హెచ్ కళాశాల యాజమాన్యంపై ప్రభుత్వ%శీ% స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులను మోసం చేస్తున్న జూనియర్ కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బుస చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 5న చలో నర్సాపూర్ జయప్రదం చేయండి

**-ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కన్వీనర్ బి. నారాయణ ముదిరాజ్**

అందోలు, పిబ్రవరి03 (ప్రజాజ్యోతి):



బీసీ ఏ తో పాటు ముదిరాజ్ హక్కుల సాధన కోసం ఈనెల 5న నర్సాపూర్ లో నిర్వహించే సంకల్ప బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్ బి. నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజ్ కులస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 15 అమలుకై బిసి కమిషన్ ద్వారా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి అన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో దామాషా ప్రకారం అన్ని పార్టీలు ముదిరాజులకు ప్రాతినిథ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయా పార్టీలు ముదిరాజ్ లను ఇప్పటివరకు ఎన్నికల్లో ఓట్లు గానే చూశారని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం హక్కులు, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సంకల్ప బేరికి రాష్ట్రమంతటా ఉన్న ముదిరాజ్ సంఘాలు, అనుబంధ సంఘాలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఏ

# ఉచిత పశువైద్య శిబిరాలతో రైతులకు మేలు

**-జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య**



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

గ్రామీణ ప్రాంతాలలో ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవడం వలన ఎంతో మేలు జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.పశువైద్య శిబిరంలో 22 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు,4 పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు, 40 దూడలకు నట్టల నివారణ మందులు, 8 పశువులకు సాధారణ చికిత్స, 4 పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగినది డాక్టర్ వెంకటయ్య తెలిపారు.ఆయన వెంట అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జనార్దన్, సౌమిత్ కుమార్, ప్రియాంక, జనిర్, వెటర్నరీ అధికారి ఆంజనేయులు, శివన్న గారి శేఖర్ గౌడ్, సత్యనారాయణ, రామకృష్ణ, పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఉన్నారు.

# చిన్నారులకు పలకల పంపిణీ




కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 3

మండల కేంద్రమైన కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి విగ్రహానికి పూజలు నిర్వహించారు అనంతరం 1994 -95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు అంగన్వాడి సెంటర్ చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విట్టల్ ఐకెపి ఎపిఎం సంగమేశ్వర్ ఎంపీ ఓ కలీముల్లా ఆర్ఎంపీ డాక్టర్ సంగమేశ్వర్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ జగన్ పూర్వ విద్యార్థులు శివ కుతుబుద్దీన్ నర్సింలు తదితరులున్నారు

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, వివిధ సమస్యలపై అర్జీదారులు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన 80 ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు, సదరం సర్టిఫికెట్ మంజూరు వంటి అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై కీలక ఆదేశాలు కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన శాసన మండలి సభ్యుల ఎన్నికల నిర్వహణకు జిల్లాలో నోడల్ అధికారులను నియమించారని కలెక్టర్ తెలిపారు. అలాగే, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకానికి ఉద్యోగుల వివరాలు సమర్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల మోడల్ కోడ్ అమల్లోకి వచ్చినందున ప్రభుత్వ ప్రచార సామాగ్రి, రాజకీయ నాయకుల ఫోటోలు ఉన్న పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, త్వరలో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

శాసన మండలి ఎన్నికల సజావుగా నిర్వహణకు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని గదులను పరిశీలించిన కలెక్టర్, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ తో కలిసి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రంలో ఎన్నికల సామగ్రి పంపిణీ జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ఏర్పాట్లపై కీలక సూచనలు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి ప్రకారం గదులను ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు అమర్చాలని, ఎన్నికల ప్రదేశంలో పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా ఉంచాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ స్థాయిలో ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, ఆర్డీఓ మన్నె ప్రభాకర్, తహసీల్దార్ జనార్ధన్, రోడ్లు-భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిశంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు: ప్రవర్తనా నియమావళి పాటించాలని కలెక్టర్ సూచన





రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు సంబంధించిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేసామని తెలిపారు. నామినేషన్ దాఖలుకు ఫిబ్రవరి 10 వరకు గడువుండగా, ఫిబ్రవరి 27న ఎన్నికలు, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు: 29 కేంద్రాలు పట్టభద్రులకు 25 కేంద్రాలు ఉపాధ్యాయులకు 13 కామన్ పోలింగ్ కేంద్రాలు ఇప్పటి వరకు 16,417 పట్టభద్రుల ఓటర్లు, 2,125 ఉపాధ్యాయ ఓటర్లు నమోదు అయ్యారని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి మార్గదర్శకాలు ప్రభుత్వ భవనాలను రాజకీయ పార్టీలు వినియోగించరాదు. ఓటర్లను ప్రభావితం చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయకూడదు. ప్రచారంలో ఆమోదించబడిన నియమాలకనుగుణంగా మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, ఆర్డీఓ మన్నె ప్రభాకర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ

-హాజరైన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





రామారెడ్డి ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

సదాశినారు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి నూతన విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కు హాజరైన స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాకతో భక్తుల తాకిడి తో మార్మోగిన ఆలయం. సోమవారం శ్రీ అపురూప అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఈ గుడికి వచ్చినప్పుడు నా వంతుగా అయ్యప్ప స్వామి వారికి సేవా చేస్తానని మాట ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం నా వంతుగా సేవా చేసానని తెలిపారు. గుడి కి సంబంధించిన ఎటువంటి సహాయం అయిన చేస్తానని ప్రభుత్వం తో మాట్లాడి గుడికి అవసరమున్న సౌకర్యాలు అన్నీ పూర్తి చేస్తానని తెలియచేసారు. నేడు ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి నేను రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి: రాష్ట్ర డైరెక్టర్ సలీం




రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

సమాచార హక్కు చట్టం 2005 అమలై 20 సంవత్సరాలు పూర్తవుతున్నా, ప్రజల్లో మరియు అధికారుల్లో ఈ చట్టంపై సరైన అవగాహన లేకపోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎం.ఏ. సలీం అన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో కమిటీ ప్రాంతీయ కార్యాలయంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని పూర్తిగా అణగదొక్కాయని, ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులకు కూడా ఈ చట్టంపై అవగాహన పెంచాలని సూచించారు. దరఖాస్తు విధానం, జరిమానాల వివరాలు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ మహిళా అధ్యక్షురాలు, న్యాయవాది కుమారి షబానా బేగం మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరే విధానం, ఫిర్యాదుల ప్రక్రియ, అధికారులపై జరిమానా విధించే విధానం గురించి వివరించారు. విభాగం 6(1): సమాచారాన్ని కోరే విధానం. విభాగం 19(1): మొదటి అభ్యర్థన. విభాగం 19(3): రెండవ అభ్యర్థన. విభాగం 18(1): సమాచారాన్ని అందించని అధికారిపై రోజుకు రూ. 250 చొప్పున గరిష్టంగా రూ. 25,000 వరకు జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతీయ అధ్యక్షుడు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి. భాస్కర్, జిల్లా ప్రతినిధులు మొహమ్మద్ అన్వర్, గౌరీ, శ్రీనివాస్, చాకలి లింగం, మహిళా కార్యదర్శి ఎస్. జమున, జరీనా నౌసీన్, సఫియా, రాబియా బేగం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి లో ప్రజా సమస్యలకు పరిష్కారం

**- ఫ్లెక్సీల తొలగింపు ఆదేశం**



రాజంపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

సోమవారం రాజంపేటలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కామారెడ్డి అధికారులను పలు కీలక విషయాలపై ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో చర్యలు ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున, గ్రామాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే, పోలింగ్ కేంద్రాల్లో వసతి సౌకర్యాలను పరిశీలించాలని తహసీల్దార్, ఎంపీడీవోలకు సూచించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రజలు ధరణి పోర్టల్‌కు సంబంధించిన దరఖాస్తులను సమర్పించడంతో, వాటిని తప్పనిసరిగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంఏఓ శృతి, ఎంపీడీవో రఘురాం, మిషన్ భగీరథ ఏఈ రజిత, డీఆర్‌డీఏ

## సృష్టిలోనే ఉపాధ్యాయ వృత్తి గొప్పది

**- పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు**



తాడ్వాయి ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి

సృష్టిలోనే ఉపాధ్యాయ వృత్తి గర్వించదగినదని, ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదనీ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేమే కలాన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గౌరిశెట్టి సులోచన రమేష్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నరు. 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పలు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సేవలందించి తోటి ఉపాధ్యాయులతో సోదర భావంతో, అంకితభావంతో పనిచేసి, జిల్లాస్థాయిలో అధికారుల నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పలుమార్లు ప్రశంసలు అందుకున్నారని గుర్తు చేశారు. అనంతరం గౌరీశెట్టి రమేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రాజు, మండల విద్యాశాఖ అధికారి రామస్వామి ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, గంగా కిషన్, శ్రీనివాస్ రెడ్డి, జూలూరు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు... వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ప్రతి గ్రామం నుండి మాదిగలు తరలిరావాలి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న**

తాడ్వాయి ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి



తాడువాయి మండలం లోని మాదిగ బిడ్డలు ప్రతి గ్రామం నుండి హైదరాబాదులో చేపట్టే లక్ష డబ్బులు వేల గొంతుకలు కార్యక్రమానికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న అన్నారు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మాదిగ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 7న ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున హైదరాబాదులో మాదిగల ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగల సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి గ్రామం నుండి రెండు బస్సులు వెళ్లడానికి కృషి చేస్తున్నామని, మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలను తరలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య, మాదిగ సంఘం నాయకులు బి సుధాకర్, పి రాజలింగం, నర్సింలు రాము మెట్టు చంద్రం సత్యం స్వామి పాల్గొన్నారు.

## కైలాస కోటేశ్వర స్వామి సన్నిధిలో లక్ష పుష్పార్చన

రాజంపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)



రాజంపేట మండలంలోని ఆరేపల్లి గ్రామంలో కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. పంచామృతాభిషేకం భక్తుల ఉత్సాహం ఈ సందర్భంగా శివుడికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణతో మారుమోగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, భక్తగణం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు స్వామివారి కృపకు ధన్యులైనట్లు ఆనందం వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ సీజ్

రాజంపేట ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)



ప్రభుత్వ అనుమతులు లేకుండా లేత మామిడి తాండా నుండి ఇతర గ్రామాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో రాజంపేట పోలీసులు దాడి చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ట్రాక్టర్ అదుపులో కేసు నమోదు తెల్లవారుజామున నడిమి తండాకు చెందిన వ్యక్తి ఇసుక రవాణా చేస్తుండగా, పోలీసుల దాడిలో పట్టుబడ్డాడు. ఇసుకతో ఉన్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. పోలీసుల ప్రశంసలు ఈ తనిఖీ కార్యకలాపాల్లో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు సురేష్, చరణ్ కీలకంగా వ్యవహరించారని ఎస్ఐ అభినందించారు. అక్రమ ఇసుక రవాణాపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## రంగంపేట్ రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత




రామారెడ్డి ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలం రంగంపేట గ్రామంలోని రైల్వే గేటు ను ఈనెల 4 నుండి 6 తేదీ వరకు మూడు రోజులపాటు తాత్కాలిక మరమ్మత్తుల కొరకు రైల్వే గేట్ మూసేయడం జరుగుతుందని తెలిపారు. రాకపోకలకు కాస్త ఇబ్బందిగా ఉన్న మరమ్మత్తుల కొరకు సహకరించాలని వాహన చోదకులు ఈ విషయాన్ని గమనించి వివిధ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు కొనసాగించుకోవాలని రైల్వే శాఖ సిబ్బంది తెలిపారు.

## రాజంపేటలో కొత్త 108 అంబులెన్సు

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



రాజంపేట, ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండలానికి కొత్తగా అందించిన 108 అంబులెన్సు జనవరి నెలలో 127 అత్యవసర కేసులను నిర్వహించి మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించింది. పరిస్థితులను సమర్థంగా నిర్వహిస్తున్న సిబ్బంది ఈ సేవలను 108 అంబులెన్సు సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తూ, రోగులను వేగంగా ఆసుపత్రులకు తరలించి ప్రాణాలను కాపాడుతున్నారు. అత్యవసర వైద్య సిబ్బందిగా జె. రాములు, అక్షర, అలాగే పైలట్లు (డ్రైవర్లు) ప్రశాంత్, రాజేందర్, సేవలందిస్తున్నారు. ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలి 108 అంబులెన్సు సేవలు నిరంతరాయంగా అందుబాటులో ఉంటాయని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఉపయోగించుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు. ఈ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన.



నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి3(ప్రజాజ్యోతి):



వసంత పంచమి పర్వదినం సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ లో సోమవారం స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు దిగంబర్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్, స్థానిక మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి , గురు స్వాములు వీరేందర్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్, అయ్యప్ప సేవా సమితి సభ్యులు అవినాష్ ,సత్యనారాయణ,శివ ,మహేష్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సంక్షేమ పథకాలకు కోడ్ పడ్డట్టేనా..?





-ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్...?
-నిరాశతో లబ్ధిదారులు..?
-నూతన సంక్షేమ పథకాలు బ్రేక్..?
-కోడ్ సరే సంక్షేమం సంగతేంటి..?
-స్థానిక ఎన్నికలు కూడా కారణమా..?
-నిరుత్సాహంలో లబ్ధిదారులు..?

రామారెడ్డి ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 420 రోజులు దాటిన తర్వాత ప్రవేశపెట్టిన నూతన నాలుగు సంక్షేమ పథకాలు కొన్ని జిల్లాలలో మండల కేంద్రంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా నూతన నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేశారు. ఇంతవరకు అందరికీ తెలిసిన విషయమే? ఇదే సమయంలో రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో అన్ని గ్రామాల వారిగా ఆయా పథకాలను లబ్బిదారులకు అందే విధంగా వెను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఇదే క్రమంలో కొన్ని జిల్లాలలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సంక్షేమ పథకాలు ఆగిపోతాయా, లేక యధావిధిగా కొనసాగుతాయా అనే సందిగ్ధంలో లబ్ధిదారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నరు. నూతనంగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేక లేక పథకాలు ప్రవేశపెడితే పూర్తిస్థాయిలో అమల విషయంపై లబ్ధిదారుల ఎదురుచూపులు. కొన్ని సందర్భాలలో కొన్ని సంక్షేమ పథకాలను ఏడాది గడిచినా ఇంకా పూర్తి కని సంక్షేమ పథకాలు, అదేవిధంగా అర్హులై ఉండి కూడా అర్హుల జాబితాలో నిరాశ ఎదురైన లబ్ధిదారులు లేకపోలేదు? సంక్షేమ పథకం ఇక వస్తుంది అని ఎదురు చూసి చూసీ విసిగి వేసారిన జనానికి ఎట్టకేలకు తెలంగాణ సర్కార్ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను ప్రభుత్వ అధికారులతో స్థానిక ఇన్చార్జి పాలన అధికారులతో ప్రారంభించింది. ఈ పథకాలు ప్రజలకు మేలైనవి. కాకపోతే అందరూ ఇప్పుడు ఎప్పుడూ అని ఎదురు చూసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాస్త సందిగ్ధంలో పడ్డాయా అని ఆలోచన లబ్ధిదారులలో చెక్కర్లు కొడుతోంది. మొదటి దశ నుండి ఈ పథకాలకు కోడ్ పడింది? ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో వీటికి కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. దీంతో మార్చి 8 వరకు ఓవైపు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమల్లో ఉంటాయని ఇవి నిరంతర ప్రక్రియ అని ప్రజాప్రతినిధులు పదేపదే ప్రజలకు చెప్తున్న మాట, ప్రస్తుతం కోడ్ అమల్లో ఉన్నందున ఆ తరువాతే పథకాలు మళ్లీ అమల్లోకి వస్తాయ..? ఎన్నికల తర్వాతే పథకాల సందడి కొనసాగుతుందా, బహిరంగ సభా వేదికల్లోనే ఈ విషయం సీఎం తో పాటు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేలు చెప్పుకొస్తున్న మాట. ఇదే దశలో మరికొన్ని జిల్లాలో ఈ నేపథ్యంలో అక్కడ మరింత సంక్షేమ పథకాలపై ప్రచారం జోరుగా కొనసాగుతోంది అని సమాచారం. కోడ్ ఉన్న జిల్లాలలో లబ్ధిదారులు అయోమయంగా ఎదురుచూపులు తప్పడం లేదు, రైతు భరోసా ఎప్పుడు వస్తుందా బ్యాంకులో డబ్బులు ఎప్పుడు జమవుతాయి అని ఆశలు, పెట్టుబడి సాయంకి ఈ ఆపత్కాల సమయంలో ఉపయోగపడతాయని వేయికళ్లతో ఎదురుచూస్తున్న వైనం. ఈ నెపధ్యంలో తాత్కాలిక బ్రేక్ తప్పదు.? ఇప్పటికే సుమారు 500 కోట్ల పై చిలుకు రైతు భరోసా నిధులు పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకోబడిన గ్రామాలకు సైతం ఆయా రైతుల ఖాతాల్లో జమ చేశారని. ఇక విడుతల వారీగా మిగతా లబ్ధిదారులకు వేయాల్సి ఉంది. ఈ కోడ్ వల్ల ఆ రైతులకు ఎదురుచూపులు తప్పవు. ఇక మిగిలిన పథకాల పరిస్థితీ సంపూర్ణంగా ఎన్నడూ నెరవేరుతాయి అని లబ్ధిదారుల ఎదురుచూపులు.



# అనకాపల్లి బెల్లాన్ని పరిశీలించిన ఏఎంసీ సభ్యులు

రాజంపేట (బీబీపేట) ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి బెల్లం తయారీ పరిశ్రమను మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సోమవారం బీబీపేటలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ పాత రాజు మాట్లాడుతూ, గతంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలలో బెల్లం వంటకాలు విరివిగా ఉండేవని, అయితే గత ప్రభుత్వాలు బెల్లం తయారీపై పరిమితులు విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం బెల్లం తయారీకి అనుకూలంగా విధానాలను రూపొందిస్తుండడంతో, మార్కెట్ కమిటీ సభ్యులు పరిశ్రమ పరిస్థితిని సమీక్షించేందుకు ముందుకొచ్చారని తెలిపారు. రైతులకు ప్రోత్సాహం రైతులు బెల్లం ఉత్పత్తిని మరింత విస్తృతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం సహాయం అందించనున్నదని పాత రాజు తెలిపారు. బెల్లం పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సభ్యులు, మార్కెట్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను జయప్రదం చేస్తాం

**-నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 03**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు వెంకట్,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో మందిపాల్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా కోస్గి మొగులయ్యను, ఉపాధ్యక్షుడిగా భవాని కుమార్ ను,ప్రధాన కార్యదర్శిగా పుట్టపాటి నరసింహులును కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్నా మందిపాల్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను భారీ ఎత్తున చౌడాపూర్ మండల కేంద్రం నుంచి తరలివెళ్లి విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు పండుగ నరసింహులు,మల్కాపూర్



తిరుపతయ్య,కొత్తపల్లి వెంకటయ్య, చాకల్ పల్లి మాసయ్య, శ్రీనివాస్,మొగుళ్ళపల్లి వెంకటేష్,లింగంపల్లి జగదీష్, చౌడాపూర్ ప్రభు,భరత్,వీరాపూర్ మల్కయ్య, మందిపాల్ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శివకుమార్,శ్రీనివాస్,రాజు,వివిధ గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక తనిఖీ బృందాన్ని కట్టడి చేసిన అధికారులు!









**-సామాజిక తనిఖీ బృందం శ్రమ వృధా**

**-4కోట్లలకు పైగా ఉపాధి నిధులు ఖర్చు**

**-పనులలో అవకతవకలు**

**-సామాజిక తనిఖీలలో బట్టబయలు పట్టించుకోని అధికారులు!**

**-రూ55 వేల పెనాల్టీతో ముగించిన ప్రజా వేదిక**

**తాండూర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి:-**

2023- 24 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని వివిధ గ్రామాలలో చేపట్టిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక బహిరంగ సభ సోమవారం జరిగింది. ఇట్టి సామాజిక తనిఖీ ప్రజావేదిక సభకు డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, ఎపిడి సరళ, విజిలెన్స్ అధికారి భార్గవి, అంబ్స్ మెన్ రాములు, ఎంపీడీవో విశ్వ ప్రసాద్ ల సమక్షంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ జరిగింది. ఇట్టి సభలో సమాజిక తనిఖీ బృందం సభ్యులుక్షేత్రస్థాయిలో సర్వే చేసిన నివేదికను గ్రామాల వారిగా అధికారుల ముందు చదివి వినిపించారు . పలు గ్రామాలలో జరిగిన పనులలో అవకతవకలు జరిగాయని వాటి పనులకు సంబంధించిన నివేదికను సామాజిక తనిఖీ బృందం అధికారుల ముందు ఉంచిన కూడా ఏమాత్రం పట్టించుకోకుండా దాట వేసిన ఘటన జరిగింది. 17జనవరి 2025 నుండి 2 ఫిబ్రవరి 2025 వరకు సుమారు 18 రోజులపాటు సామాజిక తనిఖీలో భాగంగా ఆణువణువూ పరిశీలించి నివేదికను సమర్పించిన సామాజిక తనిఖీ బృందానికి అధికార యంత్రాంగం చుక్కలు చూపించింది. అన్ని ఆధారాలతో తనిఖీ బృందం వివరించిన కూడ ఏ మాత్రం పట్టించుకోని అధికారులు నామమత్రంగా సభను ముగించారు. 18 రోజులపాటు శ్రమించి సూక్ష్మ స్థాయిలో అనువణువు పరిశీలించి నివేదికలు సిద్ధం చేసిన





సామాజిక తనిఖీ బృందం శ్రమ వృధా అయిపోయింది. పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిపై కేవలం రూ 55 వేల రూపాయల పెనాల్టి విధించి చేతులు దులుపుకున్నారు అధికారులు . అదేవిధంగా రెండు లక్షల 79 వేల ఎనభై రూపాయల కు మాత్రమే సరైన పత్రాలు లేవని గుర్తించామని మండలంలోని 33 పంచాయతీల ద్వారా రికవరీ చేయడం లేదా పనులు జరిగి ఉంటే డాక్యుమెంట్లు సమర్పించడం అనేది చేయాలని ఆదేశాలు ఇవ్వడం ఆశ్చర్యాన్ని కల్గించింది. 20023 ఏప్రిల్ ఒకటి నుండి 31 మార్చ్ 2024 వరకు 752 పనులు జరగగా అట్టి పనులకు నాలుగు కోట్ల 27 లక్షల 59 వేల 417 రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా వివిధ అభివృద్ధి పనుల కోసం మరో 17 లక్షల 25 వేల 238 రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఎడాది మొత్తంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు నాలుగు కోట్ల 44 లక్షల 86,65 రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

# శ్రీ హంసవాహిణి విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**-వేద పండితుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం**

**-చదువుల తల్లికి ప్రత్యేక పూజలు చేసిన పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి**





**తాండూర్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి :-**

తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న శ్రీ హంసవాహిణి విద్యాలయంలో ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి మాతకు పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులచే చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతి దేవి అలంకరణలో పలువురు చిన్నారులు కనిపించి



అందరిని అలరించారు. అక్షరాభ్యాసం తదుపరి పలువురు చిన్నారులను తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాలలలో చేర్పించి తొలి అక్షర జ్ఞానాన్ని బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి మాట్లాడుతూ సకలవిద్యా స్వరూపిణి, పరాశక్తి జ్ఞాన ప్రదాయిని శ్రీ సరస్వతీ అమ్మవారి కరుణా కటాక్షాలు అందరిపై మెండుగా ఉండాలని కోరుతూ చిన్నారులకు విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు చెప్పారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దోమ ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చొరవతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఆనంద్ మరియు కార్యకర్తల సమక్షంలో మోత్కూర్ గ్రామ వాసి అయిన మాణిక్య కిష్టప్పకు 56 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది వల్ల పేదలకు ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,పిఎసిఎస్ డైరెక్టర్ బ్యాగరీ శ్రీను,కండక్టర్ మల్లయ్య,ఇంద్రసేన్ అడ్వకేట్,కాంగ్రెస్ నాయకులు షబ్బీర్, చంద్రకాంత్,ఎడ్ల రాములు,రాంచంద్రయ్య గౌడ్ గుండుమల్ల మొగులయ్య,కైసర్,నరేష్,బైండ్ల తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మండల అధ్యక్షుడు :



కోడంగల్ ఫిబ్రవరి 03 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా కలసి అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రశాంత్ గుప్తా తో పాటు బలంపేట్ చెందిన కనిగిరి నరేందర్ , కొడంగల్ కు చెందిన అక్కి శ్రీనివాసాచారి తదితరులు ముఖ్యమంత్రిని కలిశారు.

## సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**-మాజీ ఎంపీటీసీ నరేష్ చౌహన్**

బషీరాబాద్ జనవరి 3 ప్రజా జ్యోతి



సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని మాజీ ఎంపీటీసీ నరేష్ చౌహన్ అన్నారు. బషీరాబాద్ మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం గురువు సంఘసంస్కర్త సంతు సేవాలాల్ మహారాజ్ ఈనెల 15న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి అలాగే జయంతి రోజున రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని పేర్కొన్నారు.

## బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించిన సీఐ,ఎస్ఐ.



ధారూర్ పిబ్రవరి 03(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజల మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఫిర్యాదులలో భాగంగా సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని 10 మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి సంబంధిత బాధితులకు వికారాబాద్ రూరల్ సీఐ రఘురాం.ధారూర్ ఎస్ఐ పి.వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్లను అప్పగించడం జరిగింది.ఎవరైనా మొబైల్ ఫోన్లో పోగొట్టుకున్నచో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి





**-మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి**

మోమిన్పేట్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )

ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు సోమవారం మోమిన్పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో సిసి రోడ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి విధులు కేటాయించి సిసి రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ప్రతి గ్రామానికి రోడ్డు వేయడం జరుగుతుందని అన్నారు మండలంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు వేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు ప్రభుత్వ ఆయాయంలో సంబంధించిన కేటాయించిన సంక్షేమ పథకాలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు రేషన్ కార్డ్ గాని ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఆత్మీయ భరోసా 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు మహిళలకు ఫ్రీ బస్సు అనేక పథకాలు అమలు చేస్తున్నారని వారు సూచించారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ మండల సీనియర్ నాయకులు సురేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎక్మాయి గంగ్వార్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక





బషీరాబాద్ ఫిబ్రవరి 3ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలంఎక్మాయి, గంగ్వార్ గ్రామంలో ఆదివారం రోజు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, అంజిలప్ప, బాలకృష్ణ, భీమప్ప, గోపాల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎక్మాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యామప్ప, ఉపాధ్యక్షులు శంకర్ రాములు ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ , కార్యదర్శి మహేష్ , సహాయ కార్యదర్శి యాదప్ప, అధికార ప్రతినిధి నర్సింలు, , ప్రచార కార్యదర్శి వెంకటప్ప కార్యనిర్వాహక సభ్యులు, ఉషనప్ప వీరేశం అర్జున్ శామప్ప, గంగ్వార్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజిలప్ప, ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ నరేష్ ప్రధాన కార్యదర్శి బీమప్ప కార్యదర్శి రఘు సహాయ కార్యదర్శి భీమప్ప అధికార ప్రతినిధి నరేష్ శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి వీరేశం కార్యనిర్వాహక సభ్యులు నగేష్ సాయప్ప మహేష్ వినోద్ గణేష్ పవన్ లను ఏకగ్రీవ గ్రామపెద్దలసమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శామప్ప అంజిలప్ప మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు. మాపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు కాబట్టి మా వంతు శాయ శక్తులుగా సంఘానికి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు రాజు యాదప్ప మహాదేవప్ప పరుశురాం నర్సింలు రవి మల్కప్ప మధు మహేష్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోల్కుంద లో వసంత పంచమి వేడుకలు.



మోమిన్ పేట్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )

మోమిన్ పేట మండలం కొత్త కోల్కుంద గ్రామంఅంగన్వాడీ కేంద్రంలో సోమవారం నాడు వసంత పంచమి వేడుకలనుఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ లలో అంగన్వాడ టీచర్లు సరస్వతి దేవి చిత్రలేఖమునకు ప్రత్యేక పూజలు చేసినారు.సంప్రదాయబద్ధంగా చదువుల తల్లి సరస్వతి మాత పూజలు చేసి,చిన్నారి విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసాన్ని జరిపారు.అలాగే చిన్నారులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్. ఆయలు. చిన్నారులు పాల్గొన్నారు

## మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ పరామర్శించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



మోమిన్ పెట్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి )

సదశివ పెట్ పట్టణ కేంద్రంలో రాత్రి సమయం లో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నాంపల్లి లోని ఉదయ్ ఓమ్ని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పరామర్శించారు. జరిగిన సంఘటన గురించి తెలుసుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు త్వరితంగా కోలుకోవాలని దైర్యం చెప్పారు.

# జిల్లాలో జైలులో వివింగ్ యూనిట్ ను ప్రారంభించిన డీజీ డా. సౌమ్యమిశ్రా





ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగారంలో వివింగ్ యూనిట్ ను జైళ్ళ శాఖ డీజీ సౌమ్యమిశ్రా సోమవారం ప్రారంభించారు. జిల్లా జైలును డీజీ సౌమ్యమిశ్రా, ఐజి సంపత్, జిల్లా ఇంచార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మలు సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ కేంద్ర కారాగారంలో ఉన్న వివింగ్ యూనిట్ ను జిల్లా జైలుకు తరలించగా దానిని డీజీ సౌమ్యమిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైలులో ఖైదీలు తయారు చేసిన బట్టలు, టవల్స్,న్యాపికిన్, బెడ్ షీట్స్ లాంటివి ఉత్పత్తికి కావాల్సిన 13 మిషన్లు ఉన్నాయని తెలిపారు. గతంలో వరంగల్ లో ఖైదీలు విజయవంతంగా తయారు చేసి అమ్మకాలు చేశారని గుర్తు చేశారు. ఖైదీలలో మార్పు తేవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సాయికిరణ్, సూపరింటెండెంట్ ఆనంద్ రావులు ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని, ఆర్థిక మంత్రి దిష్టిబొమ్మల దగ్ధం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా పిసిసి ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణాకు నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిందనీ,తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా అని ఆయన ప్రశ్నించారు.రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచి బీజేపీ ఎంపీలు ఇద్దరు మంత్రులు తెలంగాణాకు నిధులు తేవాలనీ,జిల్లాకు పసుపు బోర్డు కేటాయించారు కానీ ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేని ఎంపీ అరవింద్ తన మొహం ఎక్కడ పెట్టుకుని నిజామాబాద్ లో తిరుగుతాడు అని కేశ వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,పిసిసి కార్యదర్శి రామకృష్ణ,జిల్లా యూత్



కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్,అబుద్ బిన్ హందాన్,రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఉబేద్ బిన్ హందాన్,లవంగ ప్రమోద్,రాష్ట్ర సెల్ కన్వీనర్ ప్రమోద్,వినయ్,జగడం సుమన్,గడుగు రోహిత్,సకినాల శివకుమార్ మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,విజయలక్ష్మి,గాజుల సుజాత,మలైకా బేగం,అపర్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార ముఠాపై టాస్క్ ఫోర్స్ దాడి



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:

నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూ శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య,సీసీఎస్ సిబ్బంది సోమవారం మారుతి నగర్ లోని ఒక ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేశారు. ఈ దాడిలో వ్యభిచార నిర్వాహకురాలితో పాటు ముగ్గురు మహిళలను,ఒక విటుడిని అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి రూ.3,360 నగదు,4సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల కోసం నిజామాబాద్ రూరల్ ఎస్ హెచ్ ఓ కు అప్పగించారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

-ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



తహాఫ్రజ్ ఖత్ మేనబువత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. సోమవారం నగరంలోని ఖిల్లా రోడ్డులోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సిటీ మల్టీ స్పెషాలిటీకి చెందిన పిడియాట్రిక్, గైనకాలజిస్టు, ఎండి ఫిజిషియన్ వైద్యులు పాల్గొని మహిళలు, పిల్లలకు దాదాపు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. తహాఫ్రజ్ ఖత్ మేనబువత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కులాలకు, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సయ్యద్ అక్బర్, తదితరులున్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి ఎంపీడీవో.



రెంజల్, ఫిబ్రవరి 03(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సోమవారం రోజున ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అలాగే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మరియు వంటశాలలోని వంట గదులను మరియు వంట సామాగ్రిని శుభ్రంగా ఉంచుతూ వంట సామాగ్రిని ఎప్పటికప్పుడు ఉప్పు నీటితో శుభ్రపరచాలనని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్యకు బిసిటియు మద్దతు

-బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, మాదవేడి వినోద్ కుమార్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు బిసిటియు మద్దతు తెలుపుతున్నట్లు బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాదవేడి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ హోటల్ లో బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లకై, బిసి లకు క్రిమిలేయర్ విదానం రద్దు కొరకై, బిసి లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కై, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న విద్యావేత్త మల్క కొమరయ్య కు బిసిటియు మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి అభ్యర్థి మల్క కొమరయ్య, రెంజర్ల నరేష్, బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, బిసిటియు నాయకులు కొట్టాల రామకృష్ణ, కొట్టూరు రమేష్, శంకర్ రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్, ఫిబ్రవరి 03 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సుల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కవిత ని కలిసిన కొమురవెల్లి బిఆర్ఎస్ నాయకులు



కొమురవెల్లి ప్రజాజ్యోతి :

జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సోమవారం కరీంనగర్ పర్యటన వెళ్లుతున్న సందర్భంగా కొమురవెల్లి స్వాగత తోరణం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెడ్పీటీసీ మాజీ సభ్యులు సిలివేరు సిద్ధప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, ముత్యం నర్సింహులు గౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, కొండ శ్రీధర్, కనకమల్లేశ్, గొల్లపల్లి ఆంజనేయులు, గజ్జె వెంకటేష్, విరాట్ బాబు తదితరులుఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

జగదేవపూర్: ఫిబ్రవరి03( ప్రజా జ్యోతి )



కుకునూర్ పల్లి మండలం ఎల్లాయిగూడ గ్రామానికి చెందిన మాసపాక యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు బాలు, అశోక్, సుదర్శన్, నాగరాజు, లచ్చయ్య, కొండల్, రాజు, మధుకర్, ఆంజనేయులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తలకొంత డబ్బులు జమ చేసి మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 8 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామంలో సేవ కార్యక్రమాలు చేయడమే తమ లక్ష్యమన్నారు. అలాగే గ్రామాభివృద్ధిలో ముందుంటామని పేర్కొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా సంక్షేమ అధికారినీ ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ,వివిధ సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా 1-19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెన్డజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్,బి.సి వెల్ఫేర్ ,మైనారిటీ వెల్ఫేర్,కేజీబీవీ,మోడల్ పాఠశాలలు,కళాశాలల్లో హాస్టల్స్ లో మతపరమైన పాఠశాలలు కళాశాలల్లో ఈ అల్బెన్డజోల్ మాత్రలు అందించబడుతుంది అని తెలియ జేశారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు ,కళాశాలల్లో కూడా ఈ అల్బెన్డజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని,ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్రీ మాట్లాడుతూ అల్బెన్డజోల్ మాత్రలు పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదని,ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యానికి మంచిదని,ఈ మాత్ర వల్ల నులిపురుగులను,రక్తహీనతను నిర్మూలించి ,పోషకాహార గ్రాహ్యతను,ఏకాగ్రతను,హాజరు శాతాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా వంద శాతం విద్యార్థులు ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకునేలా బాధ్యత తీసుకోవాలని,అంగన్వాడి టీచర్లు వారి వద్ద ఉన్న రిజిస్టర్డ్,అన్ రిజిస్టర్డ్ పాఠశాల,కళాశాలకు వెళ్లని విద్యార్థుల జాబితా ఆధారంగా ఆల్బెండజోల్ మాత్రను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు అంకిత, రెవిన్యూ కిరణ్ కుమార్, డి ఆర్ డి ఓ సాయ గౌడ్,ఆర్డీవో రాజేంద్రకుమార్, మెప్మా పీడీ రాజేందర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ రమేష్, డాక్టర్ రాజు ,డీఎస్ఓ డాక్టర్ నాగరాజు,పిఓ డాక్టర్ వినీత్,జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి నాగోరావు,విద్యాశాఖ నుండి విజయభాస్కర్,ఆర్.బి. స్.కె మేనేజర్ సచిన్,డి హెచ్ ఈ ఘన్ పూర్ వెంకటేశ్వర్లు,కోఆర్డినేటర్ వెంకటేశం,ఆర్.బి. స్.కె సిబ్బంది,పాల్గొన్నారు.

## ప్రజావాణికి 141 ఫిర్యాదులు







ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్, ఫిబ్రవరి 03 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 141 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సందర్భగా డీ-వార్మింగ్ డే ను పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# విపత్తులు సంభవించిన సమయాల్లో ప్రజలకు అండగా నిలవాలి










**–'ఆపద మిత్ర' శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

నిజామాబాద్, ఫిబ్రవరి 03 : అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ వాలంటీర్లకు సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సూచనల మేరకు కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు ఇరవై రోజుల పాటు 'ఆపద మిత్ర' కార్యక్రమం పేరిట శిక్షణను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా కానీ, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారికి ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించే కార్యక్రమానికి 2016 లో శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రయోగాత్మక దశగా దేశంలోని 30 జిల్లాలలో మొదటగా ఈ తరహా శిక్షణ అందించారని, దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో వాలంటీర్లను ఎంపిక చేసి ఆపద మిత్ర పేరిట శిక్షణ అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఎంతో కీలకమైనదని, అన్ని అంశాలను శ్రద్ధగా ఆకళింపు చేసుకోవాలని, విపత్తులు సంభవించిన సమయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని హితవు పలికారు. ఏవైనా అంశాలు అర్థం కాకపోతే నిస్సంకోచంగా వాటి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆపద మిత్ర కార్యకర్తలకు మొదటి విడత శిక్షణ సమయంలో గుర్తింపు కార్డుతో పాటు, ధ్రువీకరణ పత్రం అందజేస్తారని, రెండవ దశ శిక్షణలో బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, మూడవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సుమారు 10 వేల రూపాయల వరకు విలువ గల ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పరికరాలను అందించడం జరుగుతుందని వివరించారు. భారీ వర్షాలు, అగ్ని ప్రమాదాలు వంటివి సంభవించిన సమయంలో ఎలా వ్యవహరించాలి, సీపీఆర్ ఎలా నిర్వహించాలి తదితర అంశాలను శిక్షణలో క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, భూకంపం, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కానప్పటికీ, అవి సంభవించిన సమయాలలో తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆపదమిత్ర కార్యకర్తలు ఎంతో గురుతర బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉన్నందున



శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుకోని రీతిలో ఉపద్రవాలు సంభవించినప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ నష్ట నివారణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ సైనికులుగా సమర్ధవంతమైన పాత్రను పోషిస్తూ ఆపదమిత్ర కార్యక్రమానికి సార్ధకత చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఎంత త్వరగా స్పందిస్తే, అంత ఎక్కువగా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా భారీ వర్షాలు కురిసినప్పుడు, భూకంపాలు, పేలుళ్లు వంటి విపత్తులు సంభవించినప్పుడు, ప్రమాదకర రసాయనాలు విడుదలైన సమాయాలలో ఎలా వ్యవహరించాలి, ఎలాంటి పరికరాలు వినియోగించాలి, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలను అగ్నిమాపక శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ ప్రదర్శనల ద్వారా ఇరవై రోజుల పాటు ప్రయోగాత్మకంగా శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి సీఎం ఆర్ యఫ్ చెక్కు అందజేత

**–బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**



**జగదేవపూర్: ఫిబ్రవరి03(ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండల పరిధిలోని నబినగర్ గ్రామానికి చెందిన బింగి బాల్ నర్సయ్య అనారోగ్యంతో హాస్పిటల్ చేరగా హాస్పిటల్ అధిక ఖర్చు నిమిత్తము బీఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకుపోగా మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ చొరవతో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైందని అన్నారు. మంజూరైన రూ. 24000 రూపాయలు లబ్ధిదారునికి బీ ఆర్ యస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. వీరితోపాటుగా మాజీ ఉప సర్పంచ్ బింగి మల్లేశం గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి మాజీ కో ఆపరేటివ్ సభ్యులు సయ్యద్ ఇక్బాల్ దాచారం కనకయ్య, కొంపల్లి మహేష్ మచ్చ గణేష్ ఎండీ అలీమ్ మచ్చ నర్సయ్య గడ్డం కనకయ్య రాగుల రాజు బచ్చలి భాస్కర్ బత్తిని శ్రీనివాస్ బీరోళ్ల బాల మల్లయ్య బింగి బాల్ నర్సయ్య తదితరులు ఉన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**– బిఎన్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షుడు బిక్షపతి**




**జగదేవపూర్: ఫిబ్రవరి03(ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ రంగాల కార్మికుల పట్ల చిన్న చూపు చూస్తే ఊరుకునేది లేదని,కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బిఎన్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షుడు నర్రా బిక్షపతి మండల అధ్యక్షుడు ఆశయ్య లు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాదులో ఏర్పాటుచేసిన మహా ధర్నాకు జగదేవపూర్ మండల బిఎన్ఆర్ కేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.అంతకుముందు మండల కేంద్రం జగదేవపూర్ లో జై కార్మిక జై జై కార్మిక నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు అంజయ్య భవనం ముట్టడి,మహాధర్నా నిరసన కార్యక్రమం చేపట్టి వినతిపత్రం అందజేస్తామన్నారు.కార్మికుల హెల్పర్ బోర్డును ప్రవేట్ రంగాలకు అప్పజెప్పడంతో మిగతా కార్మికులు నష్టపోతారని కార్మికులందరికీ మీసేవ ద్వారా కాకుండా లేబర్ బోర్డు నుండే గుర్తింపు కార్డులను అందించాలని లేనిపక్షంలో బిఎన్ఆర్ కేఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్లేష్ కార్మికులు కిషోర్ నర్సింలు,కృష్ణ,కనకయ్య బాల్నర్సయ్య గలయ్య ఉప్పలయ్య మల్లేశం,రాములు,రమేష్ తిరుపతి,జహంగీర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్రతో విజ్ఞానం





జగదేవపూర్: ఫిబ్రవరి03(ప్రజాజ్యోతి)

విహారయాత్రతో విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని గాయత్రి ప్రయివేటు పాఠశాల ప్రిన్సిపాల్ కయ్యం కరుణాకర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలంలో తిగుల్ లో గాయత్రి ప్రయివేటు పాఠశాల విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వెళ్లారు. హైదరాబాదులో వాటర్ ఫాల్, వర్గల్ లోని సరస్వతి ఆలయం తదితర వాటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విహారయాత్రతో విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. పుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్ కోసం విహారయాత్రలు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. చిన్నప్పటి నుండే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ం

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



చేర్యాల (ప్రజాజ్యోతి):

చేర్యాల పట్టణానికి చెందిన కందూరి యాదమ్మ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 19500 వేల రూపాయలను చెక్కును వారి కుటుంబ సభ్యులకు నాలుగు మండలాల %దీ=చా% యూత్ ఇంచార్జ్ శివగారి అంజయ్య అందజేశారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ అధ్యక్షుడు యాట బిక్షపతి BRS సీనియర్ నాయకుడు దేవర చంద్రారెడ్డి బియ్య శీను, పాక వెంకటయ్య, పాక చెన్నయ్య, కందూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరం

**- బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి.**

రాయపోల్ ఫిబ్రవరి 3 ప్రజా జ్యోతి

నిరుపేదల పాలిట వరంగా సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం పలు గ్రామాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ కొంగరి కనకయ్య రూ. 21 వేలు,యెల్కల్ కృష్ణ గౌడ్ రూ.5500, ముంగీస్ పల్లి పి. స్వర్ణ రూ.24 వేలు, సత్తమ్మ రూ.33,లింగారెడ్డి పల్లి జీ.రమేష్ రూ.37,500 వేల సీఎం సహాయనిది చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైట్క ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం



సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కల్ బూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి, తొర్రి వెంకటేష్, బల్కం కుమార్, ప్రశాంత్, ప్రవీణ్, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రతిపాదికన బిసి లకు రిజిస్ట్రేషన్లు కల్పించాలి

**-సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనాచారి**

**-ఈనెల 5న జిల్లా కలేక్టరేట్ల ముందు ధర్నా**

హుస్నాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):

కుల గణన సర్వే ఆధారంగా జనాభా ప్రాతిపదికన బీసిలకు రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న జిల్లా కలేక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించాలని వరంగల్ లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పిలుపునిచ్చినట్లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎగ్గోజు సుదర్శనాచారి తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలన్నింటిలో వివక్షకు, నిర్లక్ష్యనికి గురైన బీసీ లందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాదించేందుకు పాలకులపై సమరశంఖం పూరించాలని సమావేశం విజ్ఞప్తి చేసిందన్నారు. దేశ జనగణన లో బీసీ కులగణన జరపాలని, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని, కేంద్రంలో మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయ్యాలని, బడ్జెట్ లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ర్టంలో కులగణన నివేదిక ఆధారంగా బీసీ లకు రిజిస్ట్రేషన్ నిర్ణయించి స్థానిక సంస్థ ల ఎన్నికలు త్వరలో జరుపాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు జిల్లా బీసీ నాయకులు లందరూ సంఘటితమై రావాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనాచారి



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ నాయకులు మాటూరి స్వామి, గూళ్ళ శ్రీనివాస్, వంగోజు భాస్కర్ చారి, ఉప్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఇంద్రనీల్ పుట్టినరోజు వేడుకలు

హుస్నాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విద్యార్థి యువత ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వొడితల ఇంద్రనీల్ బాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి అన్వర్ వాహెబ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్, అక్కన్నపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్, పట్టణ విద్యార్థి అధ్యక్షులు బొజ్జ హరీష్, పట్టణ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, అక్కన్నపేట మండల యూత్ అధ్యక్షులు చిట్యాల సంపత్, భూక్య రాజు నాయక్, తిరుపతి నాయక్, జంగపల్లి రఘు, కొడముంజ రాజు తదితరులు పాల్గొన్నారు.




## వసంత పంచమి రోజున చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ , టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3(ప్రజా జ్యోతి)

శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా అక్షర అభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపయోగించుకున్న తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ సొంటి రెడ్డి చైతన్య ,ప్రిన్సిపల్ గ్లోరీ వైస్ ప్రిన్సిపల్ ఆకాష్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

